వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శనివారం 13, మే, 2023 16 పేజీలు




## సీతారామ ప్రాజెక్టుతో బయ్యారం మండలం సస్యశ్యామలం



16లో..

## ఏజెన్సీలో మావోస్టుల
# అలజడి



2 లో..

తాడ్వాయి ప్రభాతవార్త:

ఏజెన్సీ ప్రాంతంలో మళ్ళీ మావోయిస్టులు అలజడి మొదలైంది. తునికాకు సీజన్ రావడంతో ఏజెన్సీ ప్రాంతంలోని మండలాల్లో తునికాకు సేకరించే కాంట్రాక్టర్లు మకాం వేశారు. మండల కేంద్రం నుండి లోపటి గ్రామంలోకి వెళ్ళి తునికాకు సేకరణ పరిశీలించి తిరిగి మకాంలకు చేరుకుంటున్నారు.

- తునికాకు సీజన్ కావడంతో చందాల వసూళ్ళు
- గోదావరి దాటి ఉమ్మడి జిల్లాలో కొరియర్ సంచారం
- తునికాకు మద్దతు ధర పెంచాలని కాంట్రాక్టర్లకు హెచ్చరిక
- ప్రధాన రహదారిపై పోలీసు వాహనాలు తనిఖీ

## రైతు రాజు కావాలన్నదే
# కేసీఆర్ లక్ష్యం



16లో..

రాష్ట్ర మంత్రులు నిరంజన్‌రెడ్డి, ఎర్రబెల్లి దయాకర్‌రావు

తొర్రూరు రూరల్, ప్రభాతవార్త

రైతు రాజు కావాలన్నదే సిఎం కేసీఆర్ ప్రధాన లక్ష్యం అని రాష్ట్ర మంత్రులు నిరంజన్‌రెడ్డి, ఎర్రబెల్లి దయాకర్‌రావులు అన్నారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలో పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతులు సంతృప్తికరంగా ఉన్నారని, తెలంగాణ తరహా ధాన్యం కొనుగోలు కేంద్రాలు దేశంలో ఎక్కడా లేవన్నారు. అకాల వర్షాల వల్ల జరిగిన నష్టం తప్పా సమస్యలేవి లేవని, ధాన్యం రవాణాకు సమయానుకూలంగా లారీలు వస్తున్నాయని రైతులు తెలిపారు.



2 లో..

## ఆత్మీయ సమ్మేళనం సరే
# మాగోసేంది

ప్రభాతవార్తప్రతినిధి, మహబూబాబాద్

శుక్రవారం బయ్యారం మండల కేంద్రంలో బిఆర్ఎస్‌పార్టీ మండల స్థాయిలో ఆత్మీయ సమ్మేళనం సభను ఏర్పాటు చెయ్యగా ఈ సభకు ఇల్లందు ఎమ్మెల్యే హరిప్రియ నాయక్, మాజీమంత్రి తుమ్మల నాగేశ్వరరావులు హాజరయ్యారు. కాగా ఈవిషయం తెలుసుకున్న రైతులు ఎమ్మెల్యే కాన్వాయిని అడ్డుకున్నారు.

- ఎమ్మెల్యే వాహనం అడ్డుకున్న రైతులు
- 20రోజులుగా పడిగాపులు
- రైతులంటే ఇంత చులకనా?

## చెక్‌డ్యాం ధ్వంసం, వృధాగా పోతున్న నీరు



16లో..













# ఏజెన్సీలో మావోస్టుల అలజడి

(మొదటి పేజీ తరువాయి..)

ఇదిలా ఉండగా మావోయిస్టు సభ్యులు వారం రోజుల క్రితం గోదావరి దాటి ఏజెన్సీలోకి ప్రవేశించినట్లు తెలిసింది. ఈ విషయాన్ని పక్కా సమాచారంతో పోలీసులు పసిగట్టారు. అంతేకాకుండా ఇంటెలిజెన్స్ వర్గాలు మావోయిస్టు కొరియర్‌లు చందాల వసూళ్ళ కోసం ఏజెన్సీలోకి చొరబడినట్లు హెచ్చరించారు. ఈ క్రమంలో ప్రధాన రోడ్లపై పోలీసు అధికారులు వాహనాల తనిఖీని చేపట్టారు. ములుగు జిల్లాల్లో జిల్లా కేంద్రం నుండి మంగపేట వరకు భూపాలపల్లి జిల్లాలో కాటారం వరకు, ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రధాన రోడ్లపై వాహనాల తనిఖీని చేపట్టడంతో పోలీసుల చక్రబంధంలో కొత్తగా సంచరించే వ్యక్తులు చిక్కుకున్నట్లు తెలిసింది. ఇంటెలిజెన్స్ వర్గాల హెచ్చరికతో పోలీసు అధికారులు తనిఖీలు ముమ్మరం చేశారు. ఈ క్రమంలో ఏజెన్సీ ప్రాంతం దాటి భూపాలపల్లి మీదుగా ఓ వాహనంలో అనుమానాస్పదంగా సంచరిస్తుండడాన్ని పోలీసులు పసిగట్టారు. ఆ వాహనాన్ని ఆపి తనిఖీ చేయడంతో నలుగురు సభ్యులు కొంత డబ్బుతో వెళ్తున్నట్లు పట్టుబడిన సభ్యులు విచారణలో వెల్లడైంది. దీంతో తునికాకు కాంట్రాక్టర్‌లు వద్ద పలు విషయాలను వెల్లడించి వారికి కావాల్సిన ఆర్థిక వనరులను రాబట్టుకున్నట్లు తెలుస్తుంది. అంతేకాకుండా తునికాకు సీజన్ ప్రారంభం కాకముందే మావోయిస్టులు తునికాకు మద్దతు ధర పెంచాలని హెచ్చరించిన విషయం విధితమే. మావోయిస్టు కొరియర్ సభ్యుల ముఠా పోలీసులకు పట్టుబడిన క్రమంలో చందాల వసూలు చేసిన డబ్బులు ఎక్కడెక్కడ వసూలు చేసింది. రహస్యాన్ని రాబట్టినట్లు తెలిసింది. ఈ క్రమంలో చందాలిచ్చిన వ్యక్తులపై పోలీసు అధికారులు దృష్టి పెట్టి కూపీ లాగుతున్నారు.

# వర్షాకాలం రాకముందే ఇంజనీరింగ్ పనులను పూర్తిచేయండి

**-గుత్తేదారులు అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు**

**-సంబంధిత డీఈలు, ఏఈలు చొరవ చూపాలి**

**-ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రు**



**భద్రాచలం, ప్రభాతవార్త :**

ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఏజెన్సీ గిరిజన మండలాల్లోని గ్రామాలలో ఐటీడీఏ ఇంజనీరింగ్ విభాగం ద్వారా చేపడుతున్న పనులు వర్షాకాలం రాకముందే త్వరితగతిన పూర్తయ్యే విధంగా సంబంధిత డీఈలు, ఏఈలు చొరవ చూపాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్ పోట్రు సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. శుక్రవారం ఐటీడీఏ కాన్ఫరెన్స్ హాల్లో ఐటీడీఏ ఇంజనీరింగ్ అధికారులతో గిరిజన గ్రామాల్లో చేపడుతున్న ఇంజనీరింగ్ పనుల పురోగతిపై డివిజన్ వారీగా సమీక్షించారు. మారుమూల 121 గిరిజన గ్రామాలకు బిటి రోడ్ల నిర్మాణం కొరకు 178 కోట్ల 49 లక్షలు మంజూరై నందున, ఆ పనులు వర్షాకాలం రాకముందే పూర్తిచేసి గిరిజనులకు రోడ్డు సౌకర్యం కల్పించాలని, నేషనల్ హెల్త్ మిషన్ ప్రోగ్రాం కింద చేపట్టబోయే పనుల కొరకు తొందరగా టెండర్ దారులను పిలిపించి పనులు ప్రారంభించాలని, 28కోట్ల 50 లక్షల నిధులు విడుదలైనందున గిరిజన గ్రామాల్లో 185 పనులు అనగా సబ్ సెంటర్లు, అంగన్వాడీ కేంద్రాలు, గర్భినీ స్త్రీలకు ప్రసూతి వార్డుల పనులు తొందరగా ప్రారంభించి సకాలంలో భవనాలు నిర్మించలని, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఏడు గిరిజన భవనాలకు రూ.కోటి 10 లక్షలు మంజూరై ఆరు గిరిజన భవనాలు పూర్తయ్యాయని, నిర్మాణం చేపడుతున్న వైరాలోని గిరిజన భవనం కూడా త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. గిరిజన గ్రామాలలో 199 గ్రామపంచాయతీలకు ఒక్కొక్క గ్రామపంచాయతీ భవనానికి రూ. 20 లక్షల చొప్పున మంజూరైనందున గ్రామాలలోని సర్పంచులతో కలిసి టెండర్దాలను పిలిపించి తొందరగా టెండర్లు వేసి ఆపనులు కూడా ప్రారంభించి త్వరితగతిన పూర్తయ్యే విధంగా డీఈలు, ఏఈలు ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు. అలాగే ఆరు గురుకుల పాఠశాలలో అదనపు గదులు, పాఠశాలల్లో సౌకర్యాల కొరకు 5 కోట్లు మంజూరైనందున ఒక్కొక్క పాఠశాల యొక్క లేఔట్‌లు రిపేర్ల కొరకు ప్రతిపాదనలు సిద్ధం చేసి తనకు సమర్పించాలని, అనంతరం పనులు కూడా తొందరగా ప్రారంభించి పాఠశాలల్లో తెరవక ముందే పూర్తి స్థాయిలో పనులు పూర్తయ్యే విధంగా సంబంధిత డీఈలకు, ఏఈలకు సలహాలు, సూచనలు ఇస్తూ ఉండాలని పనుల విషయంలో మాత్రం అశ్రద్ధ చూపకూడదని, పనులు నాసిరకంగా కాకుండా పటిష్టంగా పనులు జరిగేలా చూడాలని, ఏ మాత్రం అలసత్వం జరిగిన సంబంధిత ఏఈ, డీఈలపై పనులు చేస్తున్న కాంట్రాక్టర్లపై శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, పాల్వంచ డీఈ రాములు, అశ్వరావుపేట డిఈ రామిరెడ్డి, ఏఈలు రాజు, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆ మైలు రాయివద్దే ప్రమాదాలు - మరణాలు ..!

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

భద్రాచలం - చర్ల ప్రధాన రహదారి దుమ్ముగూడెం మండలం ఆంధ్రకేసరి నగర్ గ్రామశివారులోని మూలమలుపు వద్ద వెంకటాపురాన్ని సూచించే మైలు రాయి వద్ద తరుచూ ప్రమాదాలు జరిగి అనేకమంది ప్రాణాలు గాలిలో కలిసి పోతున్నాయి. ఆ మూలమలుపు వద్ద ఇటీవల ఆర్ అండ్ బీ శాఖ అధికారులు జీబ్రాలైన్ (స్పీడ్ బ్రేకర్‌లు) నిర్మించారు. కానీ వాహనదారులు ఆ జీబ్రాలైన్‌ను తప్పించేందుకు తారు రోడ్డు క్రిందకు దిగి వెళ్తున్న క్రమంలో ప్రక్కనే ఉన్న మైలు రాయిని ప్రమాదవశాత్తు ఢీ కొంటూ మృత్యువాత పడుతున్నారు. అలాగే ఆ మూలమలుపు వద్ద భారీ చింతచెట్లు రోడ్డుకు ఇరువైపులా ఉండడంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనపడక అనేక ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. బుధవారం రాత్రి రేగుబల్లి గ్రామానికి చెందిన కుసిని విమలాకర్ అనే వ్యక్తి ద్విచక్రవాహనంపై వెళ్తూ ఆ మైలు రాయిని ఢీ కొట్టడంతో మృత్యువాత పడ్డాడు. అలాగే గతంలో అనేక ప్రమాదాలు ఆ ప్రాంతంలో చోటుచేసుకున్నాయి. ములకపాడు గ్రామానికి చెందిన జోలా ప్రశాంత్ అనే యువకుడు కూడా ఆ ప్రదేశంలోనే ద్విచక్రవాహనం నడుపుతూ ప్రమాదానికి గురై మృత్యువాత పడ్డాడు. చర్లకు చెందిన చర్లకు చెందిన ఒక ఫైనాన్సియర్ వ్యాపారి తన భార్యతో కలిసి కారులో ప్రయాణిస్తూ ఆ ప్రదేశంలోనే కారు ప్రమాదానికి గురై భార్యభర్తలిద్దరూ మృత్యువాత పడ్డారు. రేగుబల్లి గ్రామానికి చెందిన మరో ఇద్దరు కూడా ద్విచక్రవాహనంపై వెళ్తూ ప్రమాదానికి గురయ్యారు. వారి ఇరువురికి కాళ్లు విరగడంతో ఇప్పటికి నడవలేని పరిస్థితిలో ఉన్నారు. చిన్న చిన్న ప్రమాదాలు అనేక ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. దుమ్ముగూడెం క్రాస్ రోడ్డు సమీపంలో ఆర్ అండ్ బీ ప్రధాన రహదారికి పక్కన ఉన్న కల్వర్ట్ ప్రహరీ గోడ కూలీ పోవడంతో అక్కడ కూడా ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. దుమ్ముగూడెం క్రాస్ రోడ్డులోని దాబా ఎదురుగా ఉన్న ఆ కల్వర్ట్‌కు మరమ్మత్తులు చేయాలని వాహనదారులు కోరుతున్నారు. నిత్యం అనేక మంది యాత్రికులు భద్రాచలంలోని స్వామి వారిని దర్శించుకుని పర్ణశాలలో ఉన్న శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవాలయానికి వచ్చి వెళ్తుంటారు. అనేక ప్రాంతాల నుండి యాత్రికులు పర్ణశాల రావడం ఈ రహదారి వారికి కొత్తది అవ్వడం వల్ల మూలమలుపుల వద్ద అనేక ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. సంబంధిత ఆర్ అండ్ బీ శాఖ అధికారులు ఈ రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు ఆ మూలమలుపు వద్ద ఉన్న మైలు రాయిని తొలగించి వేరే ప్రదేశంలో నిర్మించాలని ప్రమాద హెచ్చరిక బోర్డులు నిర్మించాలని పలువురు వాహనదారులు, ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# అత్మీయ సమ్మేళనం సరే మాగోసేంది





(మొదటి పేజీ తరువాయి..)

దీంతో ఎమ్మెల్యే దిగివచ్చి రైతులతో మాట్లాడేప్రయత్నం చెయ్యగా అత్మీయసమ్మేళనం తర్వాత ముందు మాగోస ఏంది 20రోజులుగా పడిగాపులు గాస్తున్నామని ఎవ్వరూ పట్టించుకోరా మాసమస్యకు పరిస్కారం చూపిన తర్వాతనే కదలనిస్తామని అప్పట్టిదాక ఈ రోడ్డుపైననే ఉండాలని రైతులు అనడంతో తాను అత్మీయసమేళనం అయిన తర్వాత వస్తానని చెప్పి వెళ్లిన ఎమ్మెల్యే కొనుగోలు కేంద్రం వద్దకు వచ్చిరైతులు చెప్పిన విషయాలను విని అటుతర్వాత కలెక్టర్‌తో పాటు సంబందింత అదికారులతో మాట్లాడారు. రైతులు తెచ్చిన మొక్కజొన్నలు మొత్తంతీసుకోవాలని ఏమైనా అక్కడ అక్కడ నల్లగింజ ఉన్నా తీసుకోవాలని కోరారు,కాని అదికారులు ప్రజాప్రతినిదులు చెప్పినా తాము నల్లగింజలు ఉంటే తీసుకోమని అదికారులు రైతులకు స్పష్టం చేశారు. మాకు అదికారికంగా ఏమైనా అదేశాలు వస్తేనే సాద్యమని చెప్పడంతో రైతులు నిరాశ చెందారు ఏమ్మెల్యే చెప్పినా ప్రయోజనం లేకుండా పోయిందనే అవేదనతో రైతులు ఉన్నారు. ఇదిఇలా ఉండగా నాణ్యమైన మక్కలు ఉన్నప్పటికి 20రోజులుగా కాంటాలు పెట్టడంలేదని రైతులు తెలిపారు.

ఇదే సమయంలో ప్రభుత్వమే గన్నీ బస్తాలు సరఫరా చేస్తున్నదని కాని పూర్తిగా చినిగిపోయి చిల్లులు పడి ఉన్నబస్తాలను రైతులకు ఇచ్చికాంటాలు పెడితే చినిగిపోయిన బస్తాలో వచ్చిన లోడును ఎయంసి గూడూరులో దిగుమతి చేసుకోవడంలేదని 320బస్తాలు చినిగి పోయినవాటిలో కాంటాలు పెడితే ఎయంసి తిరస్కరించడం వల్ల రైతుపై అదనంగా మరో25రూపాయలు బస్తాకు ఇవ్వాల్సి వచ్చిందని హమాలీలు తిరగబోసి మరల కాంటాలు పెట్టడంవల్ల రైతురెండుసార్లు ఇవ్వాల్సి వచ్చింది బయ్యారంకు చెందిన కేస బిక్షంకు చెందిన 320 బస్తాలు చినిగిపోయి బొక్కలు పడిపోయిన,వాటిలో కాంటాలు పెట్టడం వల్ల రైతుకు అదనంగా రూ 8500బారంపడింది మొత్తంగా రైతుకు రూ 17000 ఖర్చు వచ్చింది మా తప్పులేదు కాని మా పైననే బారం మోపడంఏమిటని ఎమ్మెల్యేను రైతులు ప్రశ్నించారు.ఏదిఏమైనా రైతుల దాన్యంను వేగంగా తరలించడంలో అదికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కన్పిస్తున్నది.కనీసం జిల్లాలోని ప్రజాప్రతినిదులు చినిగిపోయిన చిల్లులు పడిన గోనే సంచులను ఎందుకు సరఫాచేస్తున్నారని ప్రశ్నించని పరిస్థితి నెలకొంది.జిల్లాలోనే మంత్రి యంపి మాజీమంత్రులు ఎమ్మెల్యేలు అదికారులు ఉన్నా, 20రోజులుగా కొనుగోలు కేంద్రంలోనే రైతులు మొక్కజొన్నలు పోసుకుని అక్కడే రాత్రిపగలు ఉంటున్నా, స్పందించని పరిస్థితి.ఎందుకో పాలకులకు రైతులంటే చులకన బావనే ఉందని కనీసం తాగునీరులేదు ఎండలోనే పడిగాపులు అందుకు తాము20రోజులుగా ఎదురుచూడటమే నిదర్శనమని రైతులు అవేదనతో చెప్పారు.కనీసం ఇప్పట్టికైనా స్పందిస్తారో లేదంటే యదావిదిగానే కొనసాగుతందో చూడాలి.

# సి.బి.ఎస్.ఇ పది ఫలితాల్లో శ్రీనగర్ రెజోనెన్స్ విద్యార్థుల ప్రభంజనం

**ఖమ్మం విద్యావిభాగం, మే 12, ప్రభాతవార్త:**

రెజోనెన్స్ వారి ఆధ్వర్యంలో శ్రీ నగర్‌లో నిర్వహిస్తున్న సి.బి.ఎస్.ఇ పాఠశాలలో నేడు ప్రకటించి పది ఫలితాలలో శ్రీనగర్ రెజోనెన్స్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని పాఠశాల డైరెక్టర్‌లు ఆర్‌వి.నాగేంద్రకుమార్,కొల్లిపర నీలిమలు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తమ పాఠశాల విద్యార్థులు వి.నవీన్, కె. వెన్నెల 472/500 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచారని తెలిపారు. ఎం.జీవన్ రాజ్ 467, సాయి మనోజ్ఞ 441, వి. హర్షిత్ 438, పి.సువంత్ 433, సిహెచ్. జశ్వంత్ 428, ఎన్.హారిక 425, వి. హెచ్.గణేష్ 420, జనని 419,ధనుష్ 415 మార్కులు సాధించారని వారు తెలిపారు. 400 పైగా మార్కులు సాధించిన వారు 11 మంది విద్యార్థులున్నారని తెలిపారు. 100 శాతం ఉత్తీర్ణత సాధించారని అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులను, రెజోనెన్స్ యాజమాన్యాన్ని విద్యార్థుల తల్లిదండ్రులకు అభినందించారు.

# పిఆర్‌టియు యూనియన్ భవన నిర్మాణానికి భూమి చేసిన ఎమ్మెల్యే

నర్సంపేట, మే 12, ప్రభాతవార్త
నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డులో నర్సంపేట నియోజకవర్గం పిఆర్‌టియు టీచర్స్ యూనియన్ భవనానికి రూ.25 లక్షల నిధులను కేటాయించి నేడు భవన నిర్మాణానికి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి చేతుల మీదుగా భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు రాష్ట్ర అధ్యక్షులు శ్రీపాల్‌రెడ్డి, పిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు రవీందర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజిని కిషన్, వైస్ చైర్మన్ మునిగాల వెంకట్‌రెడ్డి, కౌన్సిలర్లు, ఉపాధ్యాయులు, క్లస్టర్ బాధ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపిన కార్యదర్శులు



నర్సంపేట, మే 12,ప్రభాతవార్త
సమస్యల సాధన కోసం జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన దీక్షలు శుక్రవారం నాటికి 15వ రోజుకు చేరుకున్నాయి. నేటి దీక్షల్లో పాల్గొన్న పంచాయతీ కార్యదర్శులు మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన మాట నిలుపుకోవాలని తక్కువ వేతనంతో ఎన్నో విధులు నిర్వహిస్తూ ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నామని ఇచ్చిన మాట ప్రకారం తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ దీక్షలలో రమ్యకుమారి, కృష్ణవేణి, శ్రావణకుమారి, శ్రీధర్, స్నేహలత, అనిల్‌కుమార్, అజయ్, సుమలత తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలకు వేతనం పెంచాలి

చెన్నారావుపేట, మే 12, ప్రభాతవార్త
పెరిగిన ధరలకు అనుగుణంగా ఉపాధిహామీ కూలీలకు వేతనాలు పెంచాలని కొత్తవారికి జాబు కార్డులు ఇవ్వాలని ఉపాధిహామిలకు కనీస సౌకర్యాలు కల్పించాలని గ్రామాల్లో పారిశుద్ధ్యం నెలకొని ఉన్నాయని ఎంసిపిఐయు చెన్నారావుపేట మండల నాయకులు జన్ను రమేష్ అన్నారు. శుక్రవారం స్థానిక ఎంసిపిఐయు ఆధ్వర్యంలో స్థానిక ఎంపిడివోకి పలు సమస్యలతో కూడిన వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో మొర్రి శ్రీను, మొగిళి వెంకట్‌రెడ్డి, రాజిరెడ్డి, అచ్చానాయక్, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.




# మార్కెట్‌లో మహిళారైతుకు ప్రమాదం

**కాలుపై నుండి వెళ్లిన ట్రాక్టర్**

కేసముద్రం, మే 12, ప్రభాతవార్త
వ్యవసాయ మార్కెట్‌లో ఉంచిన తమ మక్కజొన్న రాసి వద్ద నిద్రిస్తున్న మహిళా రైతు కాలుపై నుండి ట్రాక్టర్ వెళ్లి గాయపడిన సంఘటన కేసముద్రం వ్యవసాయ మార్కెట్‌లో శు క్రవారం జరిగింది. వెంటనే చికిత్సకై మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మహిళా రైతు భర్త ఫిర్యాదు మేరకు కేసముద్రం ఎస్ఐ తిరుపతి కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు. పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. నెక్కొండ మండలం గొట్లకొండ గ్రామానికి చెందిన లాకావత్ సోమ్లా తన మక్కజొన్న పంటను విక్రయించేందుకు గురువారం సాయంత్రం కేసముద్రం వ్యవసాయ మార్కెట్‌కు తరలించారు. సోమ్లాతో పాటు అతని భార్య శాంతి కూడా మార్కెట్‌కు చేరుకుంది. కాగా శుక్రవారం తెల్లవారుజామున సోమ్లా తమ గ్రామానికి వెళ్లగా మక్కల వద్ద అతని భార్య శాంతి కాపాలాగా పడుకుంది. ఆ సమయంలో మరో రైతు తమ వ్యవసాయ ఉత్పత్తులను ట్రాక్టర్‌లో మార్కెట్‌కు విక్రయానికి తెచ్చి యార్డులో పోయడానికి ప్రయత్నిస్తున్న క్రమంలో ట్రాక్టర్ టైరు అక్కడే పక్కన మక్కల కుప్ప వద్ద నిద్రిస్తున్న శాంతి కాలుపై నుండి వెళ్లడంతో ఆమె తీవ్రంగా గాయపడింది. వెంటనే ఆమెను మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



# బసంతనగర్ ఎస్ఐగా ఎస్.వెంకటేష్

పాలకుర్తి, ప్రభాతవార్త.
బసంతనగర్ సబ్ ఇన్స్పెక్టర్‌గా ఎస్.వెంకటేష్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన తాడవేని శ్రీనివాస్ కాల్వ శ్రీరాంపూర్‌కు బదిలీ కావడంతో గోదావరిఖని నుంచి వచ్చిన ఎస్. వెంకటేష్ బసంతనగర్ ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సిబ్బంది ఆయనను అభినందనలు తెలియ జేశారు. ఎస్ఐ వెంకటేష్ మాట్లా డుతూ శాంతి భద్రతలకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తానని, ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో వ్యవహరిస్తామని అన్నారు. నేరుగా వచ్చి సంప్రదించవచ్చని ఎస్.వెంకటేష్ పేర్కొన్నారు.



## నేరాలు-దారుణాలు

### ఆత్మచైర్మన్‌ను దళిత నాయకుల పరామర్శ



తాడ్వాయి, ప్రభాతవార్త :
రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఆత్మచైర్మన్‌ను దళిత నాయకులు పరామర్శించారు. తాడ్వాయి మండల కేంద్రానికి చెందిన దుర్గం రమణయ్య రెండు నెలల క్రితం మండల కేంద్రంలో మోటార్ బైక్‌పై వెళ్తుండగా కోతులు అడ్డు రావడంతో మోటార్ బైక్ అదుపు తప్పి కిందపడ్డాడు.ఈ క్రమంలో కుడికాలు విరిగి తీవ్రంగా గాయపడ్డాడు. వరంగల్ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు. అయినప్పటికి ఏర్పడిన గాయం తగ్గలేదు. మెరుగైన వైద్యం అందించినప్పటికి గాయం తగ్గకపోవడంతో తాడ్వాయి తరలించారు. రెండు నెలల పాటు విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సూచించారు. ఈ విషయం తెలిసిన దళిత నాయకులు, బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు బందారు చంద్రయ్య, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గజ్జల నర్సయ్య, ఊరట్టం బీఆర్ఎస్ పార్టీ గ్రామకమిటీ అధ్యక్షులు గజ్జల మహేష్, ఊరట్టం గ్రామపంచాయతీ వార్డు సభ్యులు గజ్జల రాంబాబు, దుర్గం రమణయ్యను పరామర్శించి ధైర్యం చెప్పారు. విశ్రాంతి తీసుకున్నట్లయితే ఆరోగ్యం మెరుగుపడి తొందరగా కోలుకుంటామని ధైర్యం చెప్పడం జరిగింది. అంతేకాకుండా ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు దుర్గం రమణయ్యను మెరుగైన వైద్యం అందించి ఆదుకోవాలని కోరారు.

### రఘునాథపల్లి ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ రఘుపతి

రఘునాథపల్లి, మే12 ప్రభాతవార్త :
రఘునాథపల్లి పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం ఎస్ఐ రఘుపతి బాధ్యతలు స్వీకరించారు. గతంలో పనిచేసిన ఎస్ఐ ఎస్.వీరేందర్ వరంగల్ వీఆర్‌కు బదిలీ కాగా, ఆయన స్థానంలో జనగామ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ రఘుపతిని రఘునాథపల్లి పోలీస్‌స్టేషన్‌కు బదిలీచేస్తూ వరంగల్ సీపీ ఏవీ.రంగనాథ్ ఉత్తర్వులు జారీచేయగా శుక్రవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విధినిర్వహణలో భాగంగా పోలీసులకు శాంతిభద్రతల పరిరక్షణలో మండల ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగించినా వారిని ఉపేక్షించేది లేదని ఆయన ఈసందర్భంగా హెచ్చరించారు.



### నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలి

ముత్తారం, ప్రభాతవార్త.
ముత్తారం మండలంలోని వివిధ గ్రామాల్లో అకాల వర్షాల వలన చేతికందొచ్చిన పంట నీట మునిగిపోవడం జరిగిందని, దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని, ప్రభుత్వ పరంగా వారికి నష్టపరిహారం చెల్లించేలా కృషి చేయాలని కోరుతూ ముత్తారం తహశీల్దార్ కె.వరంధన్‌కు సిపిఐ జిల్లా మాజీ కార్యదర్శి గౌతం గోవర్ధన్ శుక్రవారం వినతి పత్రాన్ని అందజేశారు. రైతులు పంట కోసిన ధాన్యంను ఐకెపి సెంటర్లకు పంపిన రైతుల నుంచి ప్రభుత్వం తొందరగా కొనుగోలు చేయకుండా ఆలస్యం చేయడంతో అకాల వర్షాల వల్ల కల్లాల్లోని పంట తడిసి పోగా ఇక మిగిలిన ధాన్యం మొల కలు రావడం మూలంగా రైతులు తీవ్రంగా ఆవేదనకు గురయ్యారని అన్నారు. మరికొంత మంది రైతులు పంట కోతకు సమయానికి రాక పొలాల్లో వానల వలన నేలకొరిగి రైతులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. వెంటనే ప్రభుత్వం అకాల వర్షాల వలన నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## 22నుంచి కేయూ బీటెక్ నాల్గవ సంవత్సరం రెండవ సెమిస్టర్ పరీక్షలు

*ఎడ్యుకేషన్ కేయూ, మే12 ప్రభాతవార్త :*

కేయూ పరిధిలో బీటెక్ నాల్గవ సంవత్సరం రెండవ సెమిస్టర్ పరీక్షలు ఈనెల 22వ తేదీనుంచి ప్రారంభమవుతాయని పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి అదనపు పరీక్షల నియంత్రణ అధికారిని డాక్టర్ సిహెచ్.రాధిక సంయుక్తంగా తెలిపారు.

## అంబేద్కర్ వర్సిటీ పీజీ డిప్లమో కోర్సుల్లో దరఖాస్తు ప్రవేశానికి మే 30వరకు పొడగింపు

*ఎడ్యుకేషన్ కేయూ, మే12 ప్రభాతవార్త :*

డా.బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో కొత్తగా పీజీ డిప్లమో కోర్సులను ప్రవేశపెట్టినట్లు పీజీ డిప్లమా ఇన్ ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్, పీజీ డిప్లమా ఇన్ మార్కెటింగ్ మేనేజ్మెంట్ పీజీ డిప్లమా ఇన్ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్మెంట్, పీజీ డిప్లమా ఇన్ ఆపరేషన్స్ మేనేజ్మెంట్ కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ ఈనెల 30 వరకు పొడిగించినట్లు యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ కోఆర్డినేటర్ డా.ఎ.రాజు తెలిపారు. ఆయా కోర్సుల్లో చేరడానికి విద్యార్హతలు, ఫీజు కోర్సుల వివరాలు తదితరాలను యునివర్సిటీ ఆర్ట్స్ అండ్‌సైనన్స కాలేజీ సుబేదారి హన్మకొండలో పొందవచ్చని, పూర్తి సమాచారం కొరకు ఆన్‌లైన్‌లో లేదా విశ్వవిద్యాలయ హెల్ప్‌డెస్క్ నంబర్లు 7382929570 లేదా 9907089168లో సంప్రదించాలని సూచించారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఉషా దయాకర్

*రాయపర్తి, మే 12, ప్రభాతవార్త*



మండలంలోని కొండూరు గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎనబోతుల శ్రీనివాస్ రావు(దుర్మికి) కుమారుడు ఎనబోతుల అజయ్ ఇటీవల బ్రెయిన్ స్టోక్‌తో మరణించగా శుక్రవారం బాధిత కుటుంబ సభ్యులను ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి,గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సతీమణి ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నరసింహా నాయక్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి, రైతు బంధు మండల అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, సర్పంచ్ కర్ర సరిత రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

*మణుగూరు క్రైమ్,మే 12 ప్రభాతవార్త:*

మణుగూరు అనుమానాస్పద స్థితిలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం మండల కేంద్రంలో చోటుచేసుకొంది. కమలాపురం–చినరాయిగూడెం గ్రామాల మార్గమధ్యలో గల పెద్దవాగు బ్రిడ్జి క్రింద ఓ వ్యక్తి మృతదేహం గుర్తించి స్థానికులు మణుగూరు పోలీసులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న మణుగూరు సిఐ.ముత్యం రమేష్,ఎస్సై రాజ్‌కుమార్ సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని,ఘటన స్థలాని పరిశీలించారు. మృతుడు కంపెలా రవీంధర్‌గా(25) గుర్తించారు. కాగా రవీంధర్ మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## గెలిచిన ఓడిన ప్రజల పక్షాన సిపిఐ నిరంతరం పోరాడుతోంది

**-సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.అయోధ్య**

*మణుగూరు రూరల్,మే 12 ప్రభాతవార్త:*

గ్రామస్థాయిలో పార్టీని పటిష్ట పరచాలని గెలిచిన ఓడిన ప్రజల పక్షాన సిపిఐ పార్టీ నిరంతరం పోరాడుతోందని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.అయోధ్య అన్నారు. శుక్రవారం మణుగూరు పార్టీ కార్యాలయంలో ఎడారి రమేష్ అద్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.. సిపిఐ పార్టీని గ్రామస్థాయిలో బలోపేతం చేయాలని,బూత్ కమిటీలు ఏర్పాటు చేసి ఎక్కడ పార్టీ కమిటీలు వేయాలని తద్వారా పార్టీ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

**రేగా నాయకత్వంలోనే గ్రామాల అభివృద్ధి**

**మళ్ళీ బీఆర్ఎస్‌దే అధికారం**

**స్థాయిని మించి మాట్లాడే నాయకులకు గణపాఠం తప్పదు**

*కరకగూడెం,ప్రభాతవార్త:*



బీఆర్ఎస్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని కరకగూడెం మండల అధ్యక్షులు రావుల సోమయ్య అన్నారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి నాయకత్వంలో ప్రజా సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు వల్లనే మళ్ళీ బీఆర్ఎస్‌పార్టీని ప్రజలు ఆదరిస్తారని అన్నారు.శుక్రవారం అనంతారం గ్రామంలో ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల వద్దకు పరిపాలన తీసుకెల్లిన ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్‌అని కొనియాడారు.రైతుల కోసం, రైతుబంధు, రైతుభీమ,పండించిన పంటలకు గిట్టుబాటుధర.వికలాంగులకు వృద్దులకు, వితంతువులు,చేనేత బీడి,గీత కార్మికులకు ఆసరాపింఛన్లు,పేదింటి కుటుంబాల యువతుల వివాహం కోసం కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్,గర్భిణులు,బాలింతలకు పౌష్టికాహారం అందించే ఆరోగ్యలక్ష్మి దాంతోపాటు మహిళల రక్షణ కొరకు షీటీమ్స్ ఏర్పాటు పేదరికం దిగువన ఉన్న కుటుంబాలకు ఆహార భద్రత ప్రభుత్వ హాస్టల్లో చదువుతున్న విద్యార్దులకు సన్నబియ్యం,పచ్చదనాన్ని పెంచేందుకు హరితహారం గ్రామీణ ప్రాంతాల నిర్మూలన కోసం పల్లె ప్రగతి,గ్రామాల్లో చెరువులను బాగు చేసేందుకు మన ఊరు మన చెరువు మిషన్ కాకతీయ,ప్రతీ ఇంటికి తాగునీటిని అందించే విధంగా మిషన్ భగీరథ,దళితుల ఆర్థిక అభివృద్ధికోసం దళతబంధు ఇలా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజాధ్యేయంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు.నిరంతరం ప్రజల శ్రేయస్సు కోసం పనిచేస్తున్న ఇలాంటి ప్రభుత్వంను ప్రజలు ఆదరిస్తారని తెలిపారు. ఎన్నడు కూడా ప్రజల సమస్యలను పట్టించుకోని కాంగ్రెస్,బీజేపి పార్టీలకు ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రజలు గుర్తుకువస్తారా అని ప్రశ్నించారు.ప్రస్తుతం పినపాక నియోజక వర్గానికి వేల కోట్ల రూపాయలతో అంతర్గత రహదారులు, వంతెనలు,మట్టిరోడ్లను సీసీ రోడ్లుగా మార్చిన ఘనత రేగా కాంతారావుదేనని అన్నారు.పినపాక నియోజక వర్గ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న రేగా కాంతారావు నాయకత్వంలోనే పల్లెల రూపు రేఖలు మారాయని అన్నారు.ఒకప్పుడు గ్రామాల్లోకి వెళ్లాంటే చాలా అవస్థలు పడే పరిస్థితి ఉండేది.ప్రజల కష్టాలను స్వయంగా రేగానే చూసి నెరవేర్చారని పేర్కొన్నారు.ఎంతో కాలంగా తునికిఆకు సేకరించిన బోనస్ పొందని లబ్దిదారుల బాధలు నేరుగా ముఖ్యమంత్రి దృష్టితీసుకెళ్లి తునికాకు బోనస్ చెలినంచాలని పలుమార్లు ప్రస్తావించగా కేసీఆర్ స్పందించి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు 100 కోట్లు తీసుకొచ్చి తునికాకు సేకరించిన లబ్దిరులకు చెక్కులు అందజేసిన ఘనత రేగా కాంతారావుకే దక్కుతుందని అన్నారు.స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రేగా కాంతారవును మళ్లి ప్రజలు ఆశీర్వదిస్తారని అన్నారు.అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తున్న రేగా కాంతారావు గురించి పినపాక నియేజకవర్గ ఎల్లలు తెలియని కాంగ్రెస్,బీజేపీ నాయకులు మాట్లాడడం విడ్డురంగా ఉందని ఎద్దేవ చేశారు.ఇకపై క్రిందస్థాయి నాయకులు తమ స్థాయిని మరచి మాట్లడితే బీఆర్ఎస్‌పార్టీ చూస్తూ ఉరుకోబోదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి బుడగం రాము,మండల నాయకులు కొంపెల్లి పెద్ద రామలింగం,బైరిశెట్టి చిరంజీవి,పాయం రాజబాబు,మెగలిపువ్వు సురేష్,నిట్ట ఏడుకొండలు,గుడ్ల రంజిత్ కుమార్,అత్తె ముకంద,పసునూరి అంజయ్య.బత్తిని సీతయ్య,తాటి వెంగళరావు,కొలగాని పాపారావు,నిట్ట ప్రబాకర్,సిద్ది సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఏరియా హస్పిటల్ ఘనంగా అంతర్జాతీయ నర్స్ దినోత్సవ వేడుకలు

*మణుగూరు రూరల్,మే 12 ప్రభాతవార్త:*



మణుగూరు సింగరేణి పివీ కాలనీ ఏరియా హస్పిటల్‌లో అంతర్జాతీయ నర్స్ దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వైద్యాధికారిని మేరీకుమారి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.. అమ్మజన్మనిస్తే వైద్యులు పునర్జన్మ నీస్తారని వైద్యుల సూచనలను తూచా తప్పకుండా పాటిస్తూ రోగి ఆరోగ్యవంతుడిగా త్వరగా కొలుకుంటార న్నారు. నర్స్ ఫ్లోరెన్స్ నైట్ ఏంగేల్ సేవలకు గుర్తుగా ప్రతి సంవత్సరం మే 12న అంతర్జాతీయ నర్స్‌డే జరుపుకుంటామన్నారు. కరోనా సమయంలో సైతం సేవలు అందించిన సిగ్గరేణి వైద్య సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమలంలో సింగరేణి ప్రాంతీయ వైద్యశాల వైద్యులు శేషగిరిరావు,రవికుమార్,వెంకట రమణయ్య,ఇన్నయ్య సులోచన,మణి,స్పందన సిబ్బంది పాల్గొన్నారు.

## ముమ్మరంగా యాసంగి వరికోతలు

*అశ్వాపురం,మే12,ప్రభాతవార్త.*

మండలంలో యాసంగి వరికోతలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి .పాములపల్లి లిఫ్ట్ ఇరిగేషన్,చిన్నచిన్న చెరువులు కుంటలు,బోర్లకింద మరియు మండలంలో అతిపెద్ద సాగునీటివనరైన కాకతీయుల తుమ్మలచెరువు ఆయకట్టు కుందారం,కట్టుకాలువ కింద రెండువేల ఎకరాలలో జనవరి మాసంలో అన్నదాతలు యాసంగి వరినాట్లు వేశారు.వరికోతలు ఈ నెల ప్రారంభంలోనే మెదలయినప్పటికీ,తుఫాన్ ప్రభావం పొంచివున్నట్లు వాతావరణశాఖ హెచ్చరించడంతో రైతులు వరికోతలు నిలిపివేశారు.ప్రస్తుతం వాతావవరణం అనుకూలించడంతో వరికోతలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.ఈ నెలాఖరువరకు వరుణుడు కరుణించినట్లయితే రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యం సురక్షితంగా బయటపడే అవకాశాలున న్నట్లు పేర్కొంటున్నారు.

## సిపిఎం పోరాట ఫలితమే తునికాకు బోనసుల పంఫిణి

*మణుగూరు రూరల్,మే 12 ప్రభాతవార్త:*

సిపిఎం పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా దశల వారి ఆందోళనలు, పోరాటల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం తునికాకు కార్మికులకుబోనస్ పంపిణి చేస్తిందని సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో మండల కమిటీ సమావేశం ఉప్పతల నరసింహరావు అద్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లా నాయకులు కనకయ్య మాట్లాడుతూ.. సిపిఎం ఆధ్వర్యంలో అనేక సార్లు వినతిపత్రాలు అందించడం,ఆందోళన కారణంగానే ఈ రోజు తునికాకు కార్మికులకు బోనస్తులు అందించారే తప్ప బిఆర్ఎస్ ప్రభుత్వం గొప్పతనం కాదన్నారు. చిత్తశుద్ధి ఉంటే పోడు సాగుదారులకు హక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ధరఖాస్తు చేసుకున్న పోడు రైతులకు సర్వే నిర్వహించి హక్కుపత్రాలు ఇవ్వాలన్నారు.చట్టానికి లోబడి పట్టాలు పంఫిణీ చేయాలని డిమాండ్ చేశారు. మండల కార్యదర్శి కొడిశాల రాములు,లెనిన్ బాబు, టీవీఎంవి ప్రసాద్,సత్రపల్లి సాంబశివరావు, నాగమణి, తోటపద్మ,ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ కప్ పోటీలను విజయవంతం చేయాలి ఎంపీపీ కాళిక

*కరకగూడెం,ప్రభాతవార్త:*

ఈ నెల 15 నుండి నిర్వహించే సీఎం కేసీఆర్ కప్ టోర్నమెంట్ ఆటల పోటీలను పెద్ద ఎత్తున విజయ వంతం చేయాలని కరకగూడెం మండల ఎంపీపీ రేగా కాళిక మండ యువకులకు పిలుపునిచ్చారు.శక్రవారం తన కార్యలయంలో మండల అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీపీ రేగా కాళిక మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పేరున సీఎం కప్ టోర్నమెంట్ ఆటల పోటీలను 15 నుండి 17 వరకు మండల స్థాయిలో,22 నుండి 24 వరకు జిల్లా స్థాయిలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండల స్థాయిలో వాలీబాల్,కబడ్డి,ఫుడ్‌బాల్,కోకో,అథ్లెటిక్స్ పోటీలను నిర్వహిస్తు న్నామని తెలిపారు.ఆసక్తిగల 15 నుండి 36 సంవత్సరాల వయస్సు యువకులు ఈ పోటీలో పాల్గొనాలని తెలిపారు.ఈ ఆటల పోటీలలో పాల్గొన దలచిన వారు ఈ ఫోన్ నెంబర్లలను సంప్రదించగలరు 9912362053, 7702983593

# పల్లాను కలిసిన కేయూ కాంట్రాక్టు అధ్యాపకులు



**ఎడ్యుకేషన్ కేయూ, మే12 (ప్రభాతవార్త) :** కేయూలో కాంట్రాక్టు పద్ధతిపై పనిచేసే అసిస్టెంట్ ప్రొఫెసర్ల శుక్రవారం నాగూర్ల వెంకటేశ్వర్లు కుమారుడి వివాహం సందర్భంగా సత్యసాయి కన్వెన్షన్ హాల్‌కు విచ్చేసిన ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డిని యూనివర్సిటీలో పనిచేసే కాంట్రాక్టు అధ్యాపకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా వారు మాట్లాల్లడుతూ కాంట్రాక్టు అధ్యాపకులందరిని జెఎల్, డీఎల్ అధ్యాపకులను రెగ్యులరైజ్ చేసిన విధంగానే మమ్మల్ని కూడా రెగ్యులరైజ్ చేయాలని, ఇరవై ఏళ్లుగా కాంట్రాక్టు పద్ధతిపై పనిచేస్తున్నామని, రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటిస్తూ ఎన్ఇటి, ఎస్ఈటి, పీహెచ్‌డి అర్హతలు కలిగి ఉండికూడా తమకు రెగ్యులరైజ్ చేయలేదన్నారు. ఇందుకు పల్లాస్పందించి అధ్యాపక ప్రతినిధులను కలిసి చర్చించి రెగ్యులరైజ్ అయ్యేవిధంగా సహకరిస్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. కార్యక్రమంలో డా.పి.కరుణాకర్‌రావు, డా.శ్రీధర్‌కుమార్ లోథ్, డా.చిర్రరాజు, డా.మాదాసి కనకయ్య, డా.సాధురాజేష్, డా.బి.సతీష్, డా.ఫిరోజ్, డా.లింగయ్య, డా.సదాశివ్, అరూరి సూర్యం నాగయ్య, శ్రీనివాస్, పుల్లారమేష్, సునీత, మధుకర్‌రావు పాల్గొన్నారు.

**- కెప్టెన్ లక్ష్మీకాంతరావుకు వినతి..:** తెలంగాణ రాష్ట్రంలో 12యూనివర్సిటీలలో కాంట్రాక్టు అధ్యాపకులు 1335మంది పనిచేస్తున్నారని, వారిని రెగ్యులరైజ్ చేయాలని మాజీ ఎంపీ కెప్టెన్ లక్ష్మీకాంతరావుకు వినతిపత్రాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం అధ్యక్షులు డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోథ్, డాక్టర్ మధుకర్‌రావు, డాక్టర్ చీకటి శ్రీనివాస్, డాక్టర్ నాగయ్య, డాక్టర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.




## అన్నారంలో ఆర్టీసి కార్గో సేవలు

**పర్వతగిరి, మే 12, (ప్రభాతవార్త)**



పర్వతగిరి మండల ప్రాంత ప్రజలకు టిఎస్ఆర్టీసి వారు శుభవార్త అన్నారం షరీఫ్‌లో హనుమాన్ ఆటో మొబైల్ యందు టీఎస్ఆర్టీసి లాజిస్టిక్ కార్గో సెంటర్‌ను వరంగల్ ఖమ్మం ఏటిఎం వేణుగోపాల్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టీసి లాగిస్టిక్స్ (కార్గో) అతి తక్కువ ధరకు, వైభవంగా భద్రంగా మీ యొక్క పార్సెల్‌ను మీరు కోరుకున్న గమ్యస్థానాలకి చేరవేస్తున్నాము. కావు. ఈ యొక్క అవకాశాన్ని పర్వతగిరి మండలం, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇతర వివరాల కొరకు ఏజెంట్ ఎస్.రమేష్ సెల్ 8500314624, డిఎమ్ఈ చైతన్యకుమార్ 915429766, తొర్రూరు బస్టాండ్ కార్గో 8374864357కు సంప్రదించాలన్నారు.

## సీఎం కప్‌ను విజయవంతం చేయాలి

**రాయపర్తి, మే 12, (ప్రభాతవార్త)**



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిసుకతన్న సిఎం కప్ మండల స్థాయి ఆటల పోటీలను విజయవంతం చేయాలని ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 15,16,17 తేదీలలో నిర్వహించబోయే సీఎం కప్ అథ్లెటిక్స్, ఫుట్‌బాల్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడలను 15 నుండి 35 సంవత్సరాల వయస్సు గల ఆడ, మగ క్రీడాకారులు పాల్గొనాలని అన్నారు. మండల స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులను జిల్లా స్థాయికి పంపడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపిపి ఎనగందుల యాకనారాయణ, తహసీల్దార్ కుసుమ సత్యనారాయణ, ఎంపీడీవో జి.కిషన్, ఎస్ఐ బండారి రాజు, ఎంఈవో నోముల రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**పర్వతగిరి, మే 12, (ప్రభాతవార్త)**



మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వర్‌రావు అన్నారు. శుక్రవారం పర్వతగిరి మండల కేంద్రంలో పాత ఎస్సీ కాలనీలో డ్రైడే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్‌మాట్లాడుతూ ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, వాడాలని, హౌస్లూ ఉంటే వెంటనే పూడ్చేయాలన్నారు. కార్యదర్శి రఘు, ఏఎన్ఎం హేమలత, ఫీల్డ్ అసిస్టెంట్ లింగమూర్తి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బుర్ర రాములుసార్ వర్ధంతి యాదిసభను విజయవంతం చేయాలి

**ఎడ్యుకేషన్ కేయూ, మే12 (ప్రభాతవార్త) :**



కేయూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పిడిఎస్‌యు) ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో వరంగల్ నగర అధ్యక్షులు రంజిత్, కాకతీయ యూనివర్సిటీ కార్యదర్శి కామగోని శ్రావణ్‌లు మాట్లాడుతూ కేయూ అర్థశాస్త్ర అధ్యాపకులు మానవ హక్కులకోసం నిరంతరం పరితపించి తమ తుదిశ్వాస వరకు బడుగు బలహీన వర్గాల హక్కులకై పోరాటం చేసిన ప్రొ.బుర్ర రాములుసార్ 12వ వర్ధంతి యాదిసభను ఈనెల 14వ తేదీన యూనివర్సిటీలో నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి బుర్రరాములు సార్ తమ్ముడు ఎన్‌సీఈఆర్‌టి అధ్యాపకులు బుర్ర రమేష్ ముఖ్యులుగా హాజరవుతారన్నారు. వర్ధంతి సభకు సార్ సమకాలీకులు, మేధావులు, సామాజిక పోరాహక్కుల కార్యకర్తలు, కవులు, రచయితలు, విద్యార్థులు, విద్యార్థిసంఘాల ప్రతినిధులు, అధికసంఖ్యలో పాల్గొని బుర్ర రాములు సార్ యాది సభను విజయవంతం చేయాలని వారు అన్నారు. కార్యక్రమంలో సందీప్‌రాజు, వంశీ, ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ కార్గో సేవలు సద్వినియోగం చేసుకోవాలి

**రాయపర్తి, మే 12, (ప్రభాతవార్త)**

వినియోగదారులు టిఎస్ఆర్టీసీ కార్గో సేవలను సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ ఖమ్మం జిల్లాల ఏటీఎం వేణుగోపాల్ అన్నారు.శుక్రవారం కేంద్రంలోని బస్ స్టాండ్ ఆవరణలో టిఎస్ఆర్‌టిసిటీ లాజిస్టిక్ (కార్గో) సెంటర్‌ను నిర్వాహకుడు ఐత సంపత్‌తో కలిసి ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ లాజిస్టిక్స్ (కార్గో) అతి తక్కువ ధరకు,వేగంగా భద్రంగా మీ యొక్క



పార్సెల్‌ను మీరు కోరుకున్న గమ్యస్థానానికి చేరవేస్తున్నా మనీ అన్నారు.ఈ అవకాశాన్ని రాయపర్తి మండల ప్రజలు సద్విని యోగం చేసుకోవాలన్నారు. ఇతర వివరాల కొరకు ఏజెంట్ ఐత సంపత్ 9963941016 డిఎమ్ఈ చైతన్య కుమార్ 9154298766 తొర్రూర్ డిపో గారిని సంప్రదించాలని కోరారు.

### యువ సంఘర్షణ సభ-హైదరాబాద్

# యూత్ డిక్లరేషన్‌కు యువకులు మద్దతు ఇవ్వాలి

**-తెలుసుకో యువత- మన ప్రభుత్వం వచ్చాక నీదే భవిత**

**రాయపర్తి, మే 12, (ప్రభాతవార్త)**



మండల కేంద్రంలోని కాంగ్రెస్ మండల పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాచర్ల ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య ఎక్కువ ఉన్నందున ఏఐసీసీ అగ్ర నాయకురాలు ప్రియాంక గాంధీ హైదరాబాద్ యూత్ సంఘర్షణ సభ నిర్వహించినారు.ఆ సభలో యువతకు భరోసా కల్పిస్తూ హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ చేయడం జరిగిందను ఇట్టి యూత్ డిక్లరేషన్ రాయపర్తి మండలంలోని యువతీ యువకులు మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు.డిక్లరేషన్ వివరాలు 1.అమరుల ఉద్యమకారుల త్యాగాల గుర్తింపు..తెలంగాణ తొలి మలి దేశ ఉద్యమంలో ప్రాణాలర్పించిన యువతీ యువకులను ఉద్యమ అమరవీరులుగా గుర్తించి వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం లేదా 25000 నెలవారి గౌరవ పెన్షన్ ఇవ్వగలము అదేవిధంగా ఉద్యమంలో పాల్గొన్న యువతీ యువకులపై కేసులు వ్యక్తంతో పాటు జూన్ 2వ తేదీన తెలంగాణ ఉద్యమకారులుగా ప్రభుత్వ గుర్తింపు కార్డు అందజేత 2.పారదర్శక ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు..ప్రభుత్వం వచ్చిన మొదటి ఏడాదిలోనే ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ బ్యాక్లాగ్ పోస్టులు భర్తీ అదేవిధంగా జూన్ 2 నాటికి ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ ప్రకటించి 17 లోపు నియామకాలు పూర్తి ప్రత్యేక చట్టంతో టీఎస్‌పీఎస్సీని రక్షణ చేసి యుపిఎస్సీ తరహా పునరుద్ధరణ చేయబడును. 3.నిరుద్యోగ నిర్మూలన..కాంగ్రెస్ హయాంలో నిరుద్యోగ రహిత రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దేందుకు సెంట్రల్ లైబ్రరీ ఆన్లైన్ రిజిస్టర్ పోస్ట్ పోర్టల్ ఏర్పాటు చేసి ఏడు జోన్ల ఎంప్లాయ్మెంట్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో తొర్రూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోతు హామ్య నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సరికొండ కృష్ణారెడ్డి, కమల్ సింగ్, మహేందర్ రెడ్డి, నరసింహ, బైరి వెంకటరాజ్యం, రాయపర్తి గ్రామ శాఖ అధ్యక్షులు మచ్చ రమేష్, గటికల్ గ్రామ శాఖ అధ్యక్షులు నరసింహ రామ్మూర్తి, దేవేందర్, శ్రీనివాసులు, రాజు, భిక్షపతి, రామ, వెంకట్, ఎండీ మైను, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సుల సేవలు ఎనలేనివి

## ఘనంగా అంతర్జాతీయ నర్సుల దినోత్సవం



నర్సంపేట, మే 12, ప్రభాతవార్త

ఆసుపత్రుల్లో రోగులకు ఎన్నో రకాల వైద్య సేవలు అందించే నర్సుల సేవలు ఎనలేనివని ప్రభుత్వ హాస్పిటల్ అడిషనల్ సూపరిండెంట్ డా. మనోజ్‌లాల్ అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా నర్సంపేట పట్టనంలోని ప్రభుత్వ హాస్పిటల్‌లో గల నర్సులను తెలంగాణ ఆటో యూనియన్ అధ్యక్షులు కల్లెపెల్లి సురేష్ ఆధ్వర్యంలో ఘనంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ వారిని శాలువాలతో సత్కరించి మెమోంటో బహూకరించి ఘనంగా నర్సుల దినోత్సవాన్ని జరుపుకున్నారు. హాస్పిటలలోని నర్సంపేటకు తెలంగాణ ఆటో యూనియన్ అధ్యక్షులు కల్లెపెల్లి సురేష్ ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డా. నవత, నర్సింగ్ సూపరిండెంట్ రమాదేవి, స్నేహ, ప్రావీణ్య, శారద, జహర, వనజ, సులోచన, తాడు పట్టణ అధ్యక్షులు ఇస్రంకుమార్, నర్సులందరు పాల్గొన్నారు.

**చెన్నారావుపేటలో....**

జైభీం పరపతి సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ నర్సింగ్‌డేను పురస్కరించుకొని చెన్నారావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ సరోజన ఏఎన్ఎంలను స్టాఫ్ నర్సు స్వరూప, ఎంసిడి మేమలత, కవిత, ఏఎంఎం సుధారాణి, పుష్ప, రమలను జైభీం పరపతి సంఘం చెన్నారావుపేట డైరెక్టర్ నర్మెట్ట యాదగిరి, ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల వైద్య అధికారిని సరోజన, సర్పంచ్ కుండె మల్లయ్య, సొసైటి ఛైర్మన్ ముద్దసాని సత్యనారాయణరెడ్డి, జిల్లా కోఆప్షన్ సభ్యులు మహ్మద్ రఫీ, ఖాదర్‌పేట సర్పంచ్ అనుముల కుమారస్వామి, వార్డు సభ్యులు గొడిశాల సురేందర్, బిఆర్ఎస్ మండల నాయకులు జున్నుతుల మహేందర్‌రెడ్డి, కూస రవి, వైద్య సిబ్బంది స్వరూపరాణి తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## అభివృద్ధికి నోచుకోని ఇందిరమ్మ కాలనీ

### -బిజెపి నాయకులు రాణా ప్రతాప్‌రెడ్డి



నర్సంపేట, మే 12, ప్రభాతవార్త

నర్సంపేట పట్టణంలోని 4వ వార్డు ఇందిరమ్మకాలనీలో ఎలాంటి అభివృద్ధి లేక కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బిజెపి నాయకులు రాణాప్రతాప్‌రెడ్డి అన్నారు. శుక్రవారం వార్డు సమస్యలను స్వయంగా పరిశీలించి తెలుసుకున్న ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చి 9 సంవత్సరాలైనా ఇందిరమ్మ కాలనీలో ఎలాంటి అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు అందజేదని సీసీ రోడ్డు, డ్రైనేజి వ్యవస్థ కనీసం మిషన్ భగీరథ పథకం నుండి ఒక్క నీటి బిందె కూడా రాలేదు అంటే కాలనీ పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవాలన్నారు. వందల కోట్ల రూపాయలతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నాం అని చెప్తున్నా ఎంఎల్ఏ ఇందిరమ్మ కాలనీలో ఎం అభివృద్ధి చేశారో తెలియజేయాలని మీకు నిజంగా ప్రజా సమస్యలు పరిష్కరించాలనే చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఇందిరమ్మ కాలనీలో సమస్యలు పరిష్కరించి, అభివృద్ధి పనులు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

# సోని కుటుంబాన్ని ఆదుకోవాలని ఆందోళన



నర్సంపేట, మే 12, ప్రభాతవార్త

ఖానాపురం మండలం రంగాపురం పంచాయతీ కార్యదర్శి బైరి సోని కుటుంబాన్ని ఆదుకోవాలని సోని మృతికి రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని బిజెపి జిల్లా అధ్యక్షులు పాడేటి శ్రీధర్ నియోజకవర్గ నాయకులు రాణా ప్రతాప్‌రెడ్డిలు డిమాండ్ చేశారు. సోని మృతికి నిరసనగా శుక్రవారం సాయంత్రం స్మశానవాటిక వద్ద ఆందోళన నిర్వహించి కొవ్వత్తులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా శ్రీధర్ రాణా ప్రతాప్‌రెడ్డిలు మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు విధుల్లో చేరేముందు మూడు సంవత్సరాలు అప్రెంటీస్ పెరియడ్ చేయాలని చెప్పిన ముఖ్యమంత్రి అనంతరం మరొక సంవత్సరం పెంచినప్పటికి వారు ముఖ్యమంత్రి మాటను కాదన కుండా పనిచేశారన్నారు. నాలుగు సంవత్సరాలు పూర్తయినా వారిని శాశ్వత ఉద్యోగులుగా గుర్తించక పోవడం సరికాదన్నారు. సమస్యల సాధన కోసం 15 రోజుల నుండి దీక్షలు చేస్తున్నప్పటికి ప్రభుత్వం వారిని విధుల తప్పిస్తామని హెచ్చరికలు జారీ చేయడంతో మనస్థాపానికి గురైన సోని గ్రామపంచాయతీ కార్యలయంలోనే పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. సోని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాల్సిన బాధ్యత ఉందని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ అధ్యక్షులు బాల్నె జగన్, మృతురాలి కుటుంబ సభ్యులు, బందువులు, పాల్గొన్నారు.

## బీటీ రోడ్డు మంజూరి చేయాలని మంత్రికి వినతి

దుగ్గొండి, మే 12, ప్రభాతవార్త



మండలంలోని తిమ్మంపేట నుండి వెంకటాపురం గ్రామం వరకు రోడ్డు మంజూరి చేయాలని తిమ్మంపేట సర్పంచ్ మోడెం విద్యాసాగర్, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. త్వరలో రోడ్డుకు సంబందించిన నిధులు మంజూరి చేస్తామని మంత్రి హామి ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కత్తియాకాంబ్రం, రైతులు అనుమాండ్ల సమ్మిరెడ్డి, బీరం ప్రభాకర్‌రెడ్డి, దొనపాటి సాంబరెడ్డి, నరహరి కృష్ణారెడ్డి, తోటకూరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన రేవూరి



నెక్కొండ, మే 12, ప్రభాతవార్త

మహబూబాద్ పార్లమెంట్ భారతీయ జనతా పార్టీ కో కన్వీనర్ జాటోతు సంతోష నాయక్ సంధ్యల వివాహనికి హాజరై నూతన దంపతులను మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి గటిక అజయ్‌కుమార్, పెంచాల సతీష్, దేవనబోయిన విజేందర్, కాసు మల్లికార్జున్‌రెడ్డి, విజయరాణి, పోతుల రాజు, అభినవ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పుతండాలో మొక్కజొన్న పంట దగ్ధం

చెన్నారావుపేట, మే 12, ప్రభాతవార్త

మొక్కజొన్న పంట దగ్ధమైన సంఘటన టేకులకుంట తండా గ్రామ శివారు ఉప్పుతండాలో శుక్రవారం నెలకొంది. బాదిత రైతు వాంకుటోతు నార్య కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. తండా సమీపంలో రెండున్నర ఎకరాల్లో మొక్కజొన్న పంట వేయడం జరిగిందన్నారు. చేతికి వచ్చిన పంట కోసి కుప్పగా వేయడం జరిగిందన్నారు. ఇదే క్రమంలో పనికర గ్రామానికి చెందిన రైతులు మూల ఉపేందర్, రవిలు వారి పంటకు నిప్పంటించగా అట్టి మంటలు తన మొక్కజొన్న పంటను అంటుకున్నాయన్నారు. ఈ ప్రమాదంలో మొక్కజొన్న పంట పూర్తిగా కాలిబూడిదైందన్నారు. ఈ ప్రమాదంలో సుమారు రెండున్నర లక్షల పంట నష్టం వాటిల్లిందన్నారు. ఇందుకు కారకులైన వారిపై చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని బాదితుడు నార్య కోరుతున్నారు.

## కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి



దుగ్గొండి, మే 12, ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంత ప్రజలు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య అన్నారు. మండలంలోని మందపల్లి గ్రామంలో శుక్రవారం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు దూర ప్రాంతాలకు వెళ్లి సరుకులను విక్రయిస్తే రవాణా ఖర్చులు అధికంగా అవుతాయన్నారు. వేరే ప్రాంతాలకు వెళ్లి సరుకులను అమ్మితే తూకంలో మోసాలు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి నాగ నారాయణ, డీసీవో సంజీవరెడ్డి, సొసైటి ఛైర్మన్ గుడిపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిటిసి పిండికుమారస్వామి, మార్క్‌ఫెడ్ డీఎం మహేష్, సొసైటి వైస్ ఛైర్మన్ సింగతి కార్మిక్, సిబ్బంది రాజు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## గాయపడిన గీతకార్మికుడిని పరామర్శించిన రమేష్‌గౌడ్

నెక్కొండ, మే 12, ప్రభాతవార్త



మండలంలోని సూరిపల్లి గ్రామంలో గురువారం రాత్రి తాటి చెట్టుపై నుండి పడి కక్కెర్ల రామన్న అనే గీతాకార్మికుడికి తీవ్ర గాయాలు ఐనాయి. తాటి గీత కార్మికులు కుటుంబ సభ్యులు గాయపడిన రామన్నను వరంగల్‌లోని సత్యహాస్పిటల్‌కు తరలించి చికిత్స చేస్తున్నారు. శుక్రవారం గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల రమేష్‌గౌడ్, నెక్కొండ వైస్ ఎంపిపి దొనికెల సారంగపాణిగౌడ్, మాజీ మార్కెట్ ఛైర్మన్ గుంటుక సోమయ్య, ఎంపిటిసిలు వాగ్య లింగయ్యలు పరామర్శించారు. ఈ సందర్భంగా రమేష్‌గౌడ్ మాట్లాడుతూ గాయపడిన గీత కార్మికుడికి ప్రభుత్వం పది లక్షల ఎక్స్‌గ్రేషియా మంజూరి చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

# ములుగులో పంచాయతీ కార్యదర్శుల బైక్ ర్యాలీ

**కార్యదర్శులను రెగ్యులర్ చేయాలి**
**సంఘం జిల్లా అధ్యక్షులు పెంట రఘు**

ములుగు, మే 12, ప్రభాతవార్త : ములుగు జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ నుండి ప్రేమ్‌నగర్ గట్టమ్మ దేవాలయం వరకు జూనియర్ పంచాయతీ కార్యదర్శులు బైక్ ర్యాలీ తీసి తమ నిరసనను వ్యక్తం చేశారు. జూనియర్, ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని తక్షణమే జీవో విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిరవధిక సమెమ్మె శుక్రవారం నాటికి 15 వ రోజుకు చేరిందని అన్నారు. గట్టమ్మ దేవాలయం వద్ద తల్లులను తమకు రెగ్యులర్ చేసేలా కేసిఆర్‌కు సానుకూల దృక్పథం కలిగేలా చూడాలని కోరారు. ఈ సందర్భంగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులు మరియు ఔట్ సోర్సింగ్ కార్యదర్శుల సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు పెంట రఘు మాట్లాడుతూ బైక్ ర్యాలీ లో 143 మంది పంచాయతీ కార్యదర్శులు



పాల్గొని జీఓ రావాలి జిపికి వెళ్లాలనే నినాదంతో ర్యాలీలో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి రెగ్యులర్

# వరి కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**-పసర నాగారం సర్పంచ్ ముద్దబోయిన రాము**

గోవిందరావుపేట ప్రభాతవార్త: వరి కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని, పసర నాగారం సర్పంచ్ ముద్దబోయిన రాము తెలిపారు. పసర నాగారం గ్రామ పరిధిలో పిపిసి(ఎంపిఎసిఎస్) వారి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పసరనాగారం గ్రామపంచాయతీ సర్పంచ్ ముద్దబోయిన రాము, మడి సాయిబాబాలతో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాము మాట్లాడుతూ.. రైతులు ఆరుగాలం కష్టపడి శ్రమించి పండించిన వరి ధాన్యాన్ని దళారులకు తరలించి రైతులు ప్రభుత్వం ఇచ్చే గిట్టుబాటు ధరను పొందాలని ఈ సందర్భంగా వారు అన్నారు. రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తరలించి నిర్వాహకులకు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ గొంది గోపివెంకటకృష్ణరావు, అన్నపూర్ణ, మాజీ సర్పంచ్ పాయం నారాయణ, రాఘవపట్నం సర్పంచ్



దబ్బగట్ల రవీందర్, గొంది రాంచందర్, అధ్యక్షులు మడి సాయిబాబు, పిపిసి ఎంపిఎసిఎస్ సంఘం సభ్యులు గొంది రాజు, తాటి రాజు, రమాదేవి, యనక సుమంతు, ముద్దబోయిన రవి, హమాలీ మేస్త్రి మదర్, బిక్షపతి, చమాన్, రైతులు షరీఫ్, మోహన్‌రెడ్డి, సత్తయ్య, మొగిలి, రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## అల్లిమియా కొడుకు వివాహానికి హాజరైన బాదం



వెంకటాపూర్, మే 12, ప్రభాతవార్త : వెంకటాపూర్ మండలంలోని నారాయణగిరి పల్లె గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అల్లిమియా కుమారుని వివాహానికి ములుగు మండల అధ్యక్షులు బాదం ప్రవీణ్, ములుగు జిల్లా నాయకులు మల్క రమేష్‌లు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో యువజన విభాగం ములుగు నియోజకవర్గ ఇంచార్జీ కోగిల మహేశ్, ములుగు మండల పార్టీ ఉపాధ్యక్షులు అజర్ మరియు ముఖ్య నాయకులు హాజరయ్యారు.

## పాత పద్ధతి ప్రకారమే తునికాకు కూలీలకు డబ్బులు చెల్లించాలి



గోవిందరావుపేట ప్రభాతవార్త: గత పాత పద్ధతి ప్రకారమే తునికాకు కూలీలకు డబ్బులు చెల్లించాలని ములుగు ఎమ్మెల్యే సీతక్క అన్నారు. శుక్రవారం మండలంలోని ప్రాజెక్ట్ నగర్ మొట్లగూడెం గ్రామాలలో ఎమ్మెల్యే సీతక్క పర్యటించి తునికాకు కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ముఖ్యంగా అటవీ ప్రాంతంలో ఉండే ప్రజలు ఎండాకాలంలో తునికాకు సేకరణే ప్రధానమైన జీవనాధారంగా జీవనం సాగిస్తున్న పరిస్థితుల్లో కొత్తగా ఆన్‌లైన్ విధానం ద్వారా తునికాకు సేకరణ డబ్బులు చెల్లిస్తాం అని అటవీ శాఖ అధికారులు అనడంతో చాలా మందికి బ్యాంక్ అకౌంట్లు లేని పరిస్థితి ఒక వేళ ఉన్న దానిలో చాలా మందికి డబ్బులు పడని దుస్థితి. ఇలాంటి విధానం మానుకొని ప్రభుత్వం, సంబంధిత అధికారులు ప్రజలకు ఇబ్బంది లేకుండా పాత పద్ధతి ద్వారానే డబ్బులు నేరుగా తునికాకు సేకరణ డబ్బులు ఇవ్వాలని సీతక్క అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి పైడాకుల అశోక్, సర్పంచ్ సమ్మయ్య తదితరులు ఉన్నారు.

## వీఆర్ఏల హామీలను నెరవేర్చాలంటూ నిరసన



ఏటూర్‌నాగారం, మే 12, ప్రభాతవార్త: వీఆర్ఏలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చా లంటూ వీఆర్ఏల జిల్లా సంఘం ప్రధాన కార్యదర్శి గంపల శంకర్ ఆధ్వర్యంలో శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట వీఆర్ఏలు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలంటూ స్థానిక తహసీల్దార్ గూడూరు లక్ష్మణ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ వీఆర్ఏలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, 55 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసిన వీఆర్ఏల పిల్లలకు కారుణ్య నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏటూర్‌నాగారం వీఆర్ఏల సంఘం మండల ఉపాధ్యక్షులు కుమ్మరి వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి గద్దల కృష్ణ, కోశాధి కారి బత్తుల కృష్ణ, సంస్కృత కార్యదర్శి కాల రాము, మాదరి దేవి, కంచె లక్ష్మయ్య, వెండెల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్ కప్పు పోటీలను విజయవంతం చేయండి

గోవిందరావుపేట ప్రభాతవార్త: ఈనెల 15 నుండి నిర్వహించే సీఎం కప్ టోర్నమెంట్ ఆటల పోటీలను పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని మండల స్పెషల్ ఆఫీసర్ నాగ పద్మజ యువతీ, యువకులకు పిలుపునిచ్చారు. తన కార్యాలయంలో శుక్రవారం మండల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పేరున సీఎం కప్ టోర్నమెంట్ ఆటల పోటీలను ఈనెల 15 నుండి 17 వరకు మండల స్థాయిలో అథ్లెటిక్స్, కబడ్డీ, ఫుట్‌బాల్, కోకో, వాలీబాల్ పోటీలను నిర్వహిస్తున్నారని తెలిపారు. ఆసక్తిగల వారు 15 నుండి 36 సంవత్సరాల వయస్సు గల యువతీ యువకులు ఈ పోటీలలో పాల్గొనాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శంకర్, బిల్ కలెక్టర్ అశోక్, మండల పీఈటీలు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ములుగు వార్త

## విద్యాశాఖ మంత్రిని కలిసిన గోవింద్ నాయక్



ములుగు, మే 12, ప్రభాతవార్త : హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ కార్యాలయం, పౌర గ్రంథాలయ శాఖ సంచాలకుల వారి కార్యాలయం భవనం ప్రారంభోత్సవానికి విచ్చేసిన విద్యాశాఖా మంత్రి సబితా ఇంద్రారెడ్డిని రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆయాచిత శ్రీధర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రస్తుతం ములుగు జిల్లాలో ఉన్న గ్రంథాలయాల పరిస్థితులను వాటి వివరాలను, అభివృద్ధి కోసం తీసుకునే చర్యల గురించి సమావేశంలో మంత్రి దృష్టికి తీసుకుపోయారు. ఈ సందర్భంగా మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ ములుగు జిల్లా కేంద్ర, శాఖ గ్రంథాలయాల నిర్మాణాల అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## దేవగిరిపట్నం మైనార్టీ స్కూల్‌లో ఉత్తమ ఫలితాలు

**విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపాల్ పి.శైలజ**



ములుగు, మే 12, ప్రభాతవార్త : ములుగు మండలంలోని దేవగిరిపట్నం మైనార్టీ పాఠశాలలో 10 వ తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. తెలుగులో 10 మంది విద్యార్థులు, ఆంగ్లంలో 10 మంది విద్యార్థులు, గణిత శాస్త్రంలో 11 మంది విద్యార్థులు, సాంఘిక శాస్త్రంలో 11 మంది విద్యార్థులు 10/10 పాయింట్లు సాధించారు. 9.8 జి.పి.ఏ సాధించి పాఠశాల మొదటి స్థానంలో నిలిచిన ఎమ్డీ. ఆఫ్రీన్‌ను మరియు ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ పి. శైలజ అభినందించారు. 2023-24 విద్యా సంవత్సరానికి ఐదవ తరగతిలో అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైనదని అడ్మిషన్లు పొందగోరే విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యంతో సంప్రదించాలని ఆమె తెలిపారు.

## ములుగులో అంతర్జాతీయ నర్సుల దినోత్సవం



ములుగు, మే 12, ప్రభాతవార్త : అంతర్జాతీయ నర్సుల దినోత్సవం పురస్కరించుకొని ములుగు ఏరియా ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న నర్సులను ములుగు, భూపాలపల్లి జిల్లాల సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దవాఖానాకు వైద్య చికిత్స కోసం వచ్చే రోగులకు సేవలు అందించడంలో నర్సుల సేవలు అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి పైడాకుల అశోక్, కిసాన్ సెల్ అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, డా. జగదీశ్వర్, నర్సులు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఎకరానికి నష్టపరిహారం అందేలా చేస్తాం

## రైతులు అధైర్యపడోద్దు.. ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

### మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

**దుగ్గొండి, మే 12, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ బడుగు బలహీణ వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రతి నిరుపేదను ఆదుకుంటున్నాడని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మండలంలోని గిర్నిబావి నుండి దుగ్గొండి వరకు డబుల్‌బీటీ రోడ్డు పనులను శంకుస్థాపన చేశారు. అనంతరం చలపర్తి గ్రామంలో నూతనంగా నిర్మించిన పదివేల మెట్రిక్ టన్నుల గోదామును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల అకాల వర్షాలకు పంటలు నష్టపోయిన రైతుల పంటలను రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ స్వయంగా వచ్చి పంటలను పరిశీలించారు. వెంటనే ఎకరానికి రూపాయలు పదివేల చొప్పున పరిహారం ప్రకటించాలన్నారు. ప్రపంచంలో ఎక్కడ లేనివిధంగా పథకాలను ప్రవేశపెట్టి ప్రతి పేదవాడికి మనోధైర్యం కల్పిస్తున్నాడన్నారు. అకాల వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులకు 40 కోట్లు మంజూరి చేశామన్నారు. ప్రతి రైతుకు న్యాయం జరిగేవిధంగా చేస్తామన్నారు. నర్సంపేట నియోజకవర్గ అన్ని రంగాల్లో చేసే విధంగా నిరంతరం పాటుపడుతామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రైతులు పండించిన పంటను వర్షంతో తడువ కుండా ఉండాలని గోదాముల్లో నిల్వ ఉంచుకోవడానికి ఏర్పాటు చేస్తున్నామన్నారు. రైతులు పండించిన పంటను రైతుల కళ్ళాల వద్దనే కొనుగోలు చేస్తున్నామన్నారు. ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. రైతులు ఎవరు అధైర్య పడవద్దన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు రోడ్లతో ఇబ్బందులు పడకుండా ఉండాలని రూ.70 కోట్లు రోడ్లకు మంజూరి చేశామన్నారు. నియోజకవర్గంలో 91 రోడ్లు నిర్మాణంలో ఉన్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం మూడు వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చి రైతులను అనేక ఇబ్బందులు పెట్టారన్నారు. రైతులకు 24గంటల విద్యుత్ ఉచితంగా సరఫరా చేస్తుందన్నారు. రైతులకు రెండు పంటలకు రైతుబంధు పథకం, రైతు భీమా పథకాన్ని ప్రవేశపెట్టి ఆదుకుంటున్నాడన్నారు. వికలాంగులకు వృద్దులకు, వితంతువులకు ఆసరా పెన్షన్ ప్రవేశపెట్టి ఆసరగా నిలుస్తున్నాడన్నారు. ప్రతి రైతుకు నష్టపరిహారం అందేలా చేస్తామన్నారు. అనంతరం నష్టపోయిన రైతులకు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్పొరేషన్ గిడ్డంగుల చైర్మన్ సాయిచంద్, నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, జాయింట్ కలెక్టర్ సూరాజీ సర్పంచ్ ముదురకోల శారదకృష్ణ, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య, జెడిఎ ఉషాదయాల్, రైతుమండల సమన్వయ సమితి కన్వీనర్ తోకల నర్సింహారెడ్డి, సొసైటి చైర్మన్లు సుకినె రాజేశ్వర్‌రావు, ఊరటి మైపాల్‌రెడ్డి, ఎంపిడివో కృష్ణప్రసాద్, ఎంఆర్వో సంపత్‌కుమార్, ఏవో దయాకర్, గుండాల మధన్మోహన్, పిండి కుమారస్వామి, పెద్ది స్వప్న, సోని, రతన్, శంకేషి కమలాకర్, నీలం పైడయ్య పాల్గొన్నారు.





# క్రీడా ప్రాంగణాన్ని పరిశీలించిన అడిషనల్ కలెక్టర్





**ఏటూర్‌నాగారం, మే 12, ప్రభాతవార్త:**

స్థానిక జెడ్పిఎస్ఎస్ పాఠశాల మైదానంలో ఈనెల 15 నుంచి 17 వరకు జరిగే ముఖ్యమంత్రి కప్ 2023 మండల స్థాయి పోటీలు నిర్వహించే క్రీడా ప్రాంగణాన్ని ములుగు జిల్లా అడిషనల్ కలెక్టర్ ఇలా త్రిపాఠి శుక్రవారం సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఇటీవల వెలువడిన పది ఫలితాలలో మండల టాపర్ బెడిక లవణీత్ కుమార్‌ను అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ ప్రసూనారాణి, జెడ్పి కో ఆప్షన్ సభ్యురాలు వలియాబి సలీం, ఎంపిడిఓ కుమార్, తహసీల్దార్ గూడూరు లక్ష్మణ్, ఎంఈఓ సురేందర్, ఎంపిపి అంతటి విజయ, ఎంపిటీసీలు, పాఠశాల పీఈటీలు, యువజన సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# కంటివెలుగు క్యాంపు లక్ష్యం

## పూర్తిచేసిన వైద్యులను అభినందించిన కలెక్టర్

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

జనగామ అర్బన్‌లో కంటివెలుగు క్యాంపుల లక్ష్యం పూర్తి చేసిన వైద్యులను జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అభినందించారు. శుక్రవారం కలెక్టర్ చాంబర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన కంటివెలుగు క్యాంపు డాక్టర్లను అభినందించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండవ దశ కంటి వెలుగు కార్యక్రమాన్ని జనగామ పట్టణంలో రెండు క్యాంపుల ద్వారా ఏర్పాటు చేయడం జరిగిందని, అందులో 30వార్డుల లక్ష్యం 74రోజుల్లో పూర్తిచేసి కంటివెలుగు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన క్యాంపు డాక్టర్లను సంబంధిత సిబ్బందిని ఆయన ఘనంగా సత్కరించారు. స్థానిక వార్డు కౌన్సిలర్ శ్రీనివాస్ సహకారంతో వార్డులోని అందరికి కంటివెలుగు కార్యక్రమం ద్వారా కంటి పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్నవారికి కళ్లద్దాలను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ ప్రశాంత్, స్థానిక వార్డు కౌన్సిలర్ బొట్ల శ్రీనివాస్, క్యాంపు డాక్టర్ దేవి తదితరులు పాల్గొన్నారు.



# హాత్ సే హాత్ జోడోతో బీఆర్ఎస్, బీజేపీలో దడ

## టీపీసీసీ కార్యదర్శి చేపూరి వినోద్

**స్టేషన్‌ఘన్‌పూర్, మే12 ప్రభాతవార్త :**

కాంగ్రెస్‌పార్టీ అధినాయకుడు రాహుల్‌గాంధీ చేపట్టిన హాత్‌సే హాత్ జోడో యాత్ర ద్వారా బీఆర్ఎస్, బీజేపీలో అలజడి రేగిందని టీపీసీసీ కార్యదర్శి చేపూరి వినోద్ అన్నారు. ఏఐసీసీ ఆదేశాల మేరకు వినోద్ శుక్రవారం స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రంలోని బస్టాండ్ సమీపానగల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి హాత్‌సే హాత్ జోడో యాత్రను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబం టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీలు, లిక్కర్‌స్కామ్‌లు చేస్తూ నిరుద్యోగ యువత ఉసురు పోసుకుంటుందని అన్నారు. ఇటు బీఆర్ఎస్, అటు బీజేపీ ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను రాహుల్‌గాంధీ సందేశ యాత్ర, ప్రియాంక గాంధీ యూత్ డిక్లరేషన్ అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ఈ యాత్రను ప్రారంభించడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి శూన్యమని, రిజర్వాయర్, ఫ్లై ఓవర్ బ్రిడ్జిల నిర్మాణానికి కాంగ్రెస్ హయాంలోనే శంకుస్థాపనలు చేయడం జరిగిందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పోరేట్ సంస్థలకు కొమ్ముకాస్తు ప్రభుత్వ ఆస్తులన్నీ ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేస్తుందని ఆరోపించారు. కాంగ్రెస్ హయాంలోనే దేశం, రాష్ట్రంలో అభివృద్ధి జరిగిందన్నారు. రాష్ట్రం, కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడం ఖాయమన్నారు. కాంగ్రెస్‌పార్టీకి పూర్వ వైభవం తీసుకరావడానికి తనవంతుగా ఈ యాత్ర చేపట్టడం జరిగిందని వినోద్‌తెలిపారు. ఈ యాత్ర స్టేషన్‌ఘన్‌పూర్, శివునిపల్లి జంట పట్టణాల్లో కొనసాగింది. కార్యక్రమంలో ఏఐసీసీ నేషనల్ కోఆర్డినేటర్ కత్తి వెంకటస్వామి, టీపీసీసీ కార్యదర్శి శ్రీనివాస్, ఉమ్మడి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి, చాగల్లు గ్రామశాఖ అధ్యక్షుడు చేపూరి ప్రభాకర్, మండల నాయకులు జీడి రామచంద్రం, రాజారావు ఏలియా, ఐలపాక సుదర్శన్,శ్యామ్ పాల్గొన్నారు.



# క్రీడా ప్రాంగణాన్ని పరిశీలించిన అధికారులు



**కాటారం, మే 12, ప్రభాతవార్త**

సిఎం కప్ 2023క్రీడ నిర్వాహణ కోసం ఈనెల 15నుండి 17వరకు మండలంలోని క్రీడా ప్రాంగణాన్ని పరిశీలించడం జరిగిందని యంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్ శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. మండలకేంద్రంలోని ట్రైబల్ వేల్ఫేర్ పాఠశాల క్రీడా మైదనాన్ని యంపిడిఓ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో ట్రైబల్ వేల్ఫేర్ పాఠశాల యందు క్రీడలు నిర్వహించుకునేందుకు గాను అనుకూలంగా ఉన్న స్థలాన్ని పరిశీలించి సూచనలు చేశారు. క్రీడల్లో పాల్గొనే క్రీడాకారులకు అన్ని రకాల ఏర్పాట్లు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి సంజీవరావు, తహశీల్దార్ లక్కాకుల జీవాకర్ రెడ్డి, క్రీడలు నిర్వహించే పీడీలు రమేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేత



**ఐనవోలు ప్రభాతవార్త మే 12:**

మండలంలోని ముల్కలగూడెం గ్రామానికి చెందిన జక్కుల రవికుమార్ కు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన లక్ష రూపాయల విలువ గలు చెక్కును వరన్న పేట ఎమ్మెల్యే అరూరి రమేష్ లబ్దిదారునికి శుక్రవారం హనుమకొండలో అంద జేసారు. మండల పార్టీ అధ్యక్షులు పోలేపల్లి శంకర్రెడ్డి మాజీ ఎస్సి సెల్ అధ్యక్షులు సింగారా రాజు, మాజీ సర్పంచ్ లక్ష్మణ్, నాయకులు కార్య కర్తలు పాల్గొన్నారు.

# ఉగ్రవాద నిరమూలనకై ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

## వరంగల్ తూర్పు నియోజకవర్గ బిజెపి కాంటెస్టెడ్ అభ్యర్థి కుసుమ సతీష్ బాబు



వరంగల్ క్రైం ప్రభాతవార్త మే 12:
ఉగ్రవాద నిరమూలనకు శాంతి భద్రతలకై కార్టన్ అండ్ సర్చ్ లాంటి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని వరంగల్ తూర్పు నియోజకవర్గ బిజెపి కాంటెస్టెడ్ అభ్యర్థి కుసుమ సతీష్ బాబు అన్నారు. శుక్రవారం వరంగల్ ఏసీపీ బోనాల కిషన్ కు వరంగల్ తూర్పు బిజెపి శ్రేణులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ శాంతి భద్రతల రిత్యా నగరంలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని హైదరాబాదులో గత నాలుగు రోజుల నుండి జరుగుతున్న ఉగ్రవాదుల ఏరివేతలు హర్షించదగ్గ విషయమని నిఘా వ్యవస్థలు చాకచక్యంగా ఉగ్రవాదులను పట్లుకొని ఇలాగే బొక్కలో వేస్తే శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కతగదని అన్నారు. ఎలాంటి మత ఘర్షణలు తలెత్తవని ఈ విషయంలో పోలీసులకు రాష్ట్ర ప్రజలు అభినందనలు తెలియ జెస్తున్నారని అన్నారు. రాష్ట్ర రెండవ రాజధాని అయిన వరంగల్ నగరంలో కూడా పోలీసు బృందాలు ప్రత్యేక తనిఖీలు చేయాలని రాత్రి సమయంలో కార్డ్ అండ్ సర్చ్ నిర్వహించాలని పోలీసు ఉన్నతాధదికారులను కోరడం జరిగిందన్నారు. వరంగల్ ఏసీబీ బోనాల కిషన్ మాట్లాడుతూ బిపెపి విజ్ఞప్తిని స్వీకరించి త్యరలోనే నగరంలో శాంతి భద్రతల కొరకు ప్రత్యేకంగా తనిఖీలు నిర్వహిస్తామని, దీనిపై మా పై అధికారులతో ఇప్పటికే చర్చించామని అన్నారు. అపరిచిత వ్యక్తుల సమాచారుం ఎవరి దృష్టికి వచ్చిన వెంటనే అందుబాటులో ఉన్న స్థానిక పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వాలని లేదా 100 డయల్ ను వినియోగించుకో వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీషా, జిల్లా ఉపాధ్యక్షుడు కనుకుంట్ల రంజిత్, జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, అపురూప రచినేష్, ఒంటోల ప్రసాద్, మైదం వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# హోవెల్ ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో కుట్టు శిక్షణ శిభిరం

వరంగల్ ప్రభాతవార్త మే 12:
హోవెల్ ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో కుట్టు శిక్షణ శిభిరంకు హన్మకొండ పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుట్టు మిషన్ శిక్షణ తరగతులు పూర్తిచేసుకున్న 60మంది మహిళలకు నైపుణ్య సర్టిఫికెట్ బహుకరించారు. అనంతరం దాస్య వినయ్ భాస్కర్ మాట్లాడుతూ హోప్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులందరూ చేస్తున్న కృషికి అభినందిస్తున్న రాబోయే రోజుల్లో ఈ సంస్థకు ప్రభుత్వం నుంచి అన్ని విధాలుగా ఆదుకుంటామని అన్నారు. ఈ సొసైటీలో అన్ని వర్గాలవారికి ప్రాధాన్యం ఇవ్వడం చాలా సంతోషం కలిగిందని టైలరింగ్ నేర్చుకున్న కార్పొరేటర్ దేవరకొండ విజయ లక్ష్మి సురేందర్, దర్వన్ సింగ్, కల్పలత సూపర్ బజార్ వైస్ చైర్మన్ మొహమ్మద్ షఫీ, అహ్మద్ జలీల్, అక్బర్ షబ్బీర్ షబ్బీర్ ముజిబ్ రషిక్ అఖిల్ జలీల్ అతఉల్లాహ్ రఫిక్ పాల్గొన్నారు.




# శుభకార్యాలలో పాల్గొన్న ఎమ్మెల్యే నరేందర్ దంపతులు

ప్రభాతవార్త-పోచమ్మ మైదాన్:
తెలంగాణ రాష్ట్ర రైతు ఋణ విమోచన చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు కుమారుడి వివాహ వేదుక ఓ ప్రైవేట్ హాల్లో శుక్రవారం



అతిరథమహారధులు,ప్రజా ప్రతినిధులు, ఆత్మీయుల మధ్య వైభవంగా జరిగింది.ఈ వివాహ మహోత్సవంలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ వాణి దంపతులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.అలాగే పత్రికా రంగానికి తన కలంతో ఎన్నో సేవలందించిన సీనియర్ జర్నలిస్ట్ కత్తెరశాల కుమారస్వామి పటేల్ నూతన గృహ ప్రవేశ మహోత్సవానికి హాజరై కుమారస్వామి దంపతులకు నూతన వస్త్రాలు బహూకరించి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ వాణి దంపతులను కత్తెరశాల కుమారస్వామి దంపతులు శాలువాతో ఆత్మీయంగా సన్మానించి వారికి కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం వరంగల్ దార్పొలిలోని నోబెల్ ఫంక్షన్ హాల్లో జరిగిన దామెర లజర్ కుమార్తె షైనీ వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి నగరంలో శుక్రవారం జరిగిన వివాహ్ మహోత్సవాలతో పాటు పలు శుభకార్యాలలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ దంపతులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ వేడుకలకు ఎమ్మెల్యేతో పాటు కార్పొరేటర్లు, ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ కళా మహోత్సవాలను విజయవంతం చేయాలి

## గిన్నీస్ రికార్డ్ గ్రహీత, తెలుగు తొలి సహస్ర సామ్రాట్ శాంతి క్రిష్ణ ఆచార్య




వరంగల్ ప్రభాతవార్త మే 12:
జూన్ 18న హైద్రాబాద్‌లోని రవింద్రభారతిలో ప్రతష్టాత్మకంగా నిర్వహంచబోతున్న అంతర్జాతీయ కళా మహోత్సవాలను విజయవంతం చేయాలని ప్రపంచ ప్రఖ్యాత గిన్నీస్ తొలి తెలుగు వరల్డ్ రికార్డ్ గ్రహీత, తెలుగు తొలి సహస్ర మహోత్సవ శ్రీ సామ్రాట్ శాంతి క్రిష్ణ ఆచార్య పిలుపునిచ్చారు. శుక్రవారం వరంగల్ నగరంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సేవాపతి 38వ వార్సికోత్సవాలను పురష్కరించుకుని తులుగు సాంప్రదాయ సంస్కృతి ప్రదర్శనలు 1015వ ప్రోగ్రాం హైద్రాబాద్‌లోని రవింద్రభారతి వేధికగా నిర్వహించ బోతున్నట్లు తెలియ జేశారు. గ్రామీణ స్థాయిలో ప్రారంభించి అంతర్జాతీయ స్థాయివరకు ధార్మిక అధ్యాత్మిక 9రంగాలలో విశిష్ట సేవలు అందిస్తున్న తులుగు వారిని గుర్తించి వారికి నవరంగ నవరత్న పురష్కరాలతో గౌరవ సన్మాన సత్కారాలను అందిస్తున్నట్లు తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న అ కళా మహత్సవాలల్లో ప్రపంచ వ్యాప్తంగా బంధుత్వాల బంధాల విలువలను పెంచి అన్యోన్యతను చాటిన బలగం సినీ నటులకు దర్శక నిర్మాతలకు పురష్కారాలను అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. 9రంగాల్లో ఏ రంగంలో నైనా విశిష్ట సేవలు అందిస్తున్న ప్రపంచ వ్యాప్తంగా ఏ దేశం తెలుగు వారైనా ఆసక్తి గలవారు జూన్ 18లోసు 9849262610, 9390996446 ఫోన్ నంబర్లకు తమ వివరాలు అందజేసి నమోదు చేసుకోవాలని కోరారు.

# పంచాయతీ కార్యదర్శుల సమ్మెకు సంపూర్ణ మద్దతు జిటిప

## వరంగల్ ప్రెసిడెంట్ తాళ్లపెల్లి ప్రకాష్‌గౌడ్

ప్రభాతవార్త- పోచమ్మమైదాన్ :
నగరంలో జరుగుతున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శుల నిరవధిక సమ్మెకు సంపూర్ణ మద్దతుతో పాటు సంఘాభావంను ప్రకటించి వరంగల్ జిల్లా ప్రెసిడెంట్ లయన్ తాళ్లపెల్లి ప్రకాష్ ఉమ్మడి వరంగల్ జిల్లా జీటీఏ ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం బాధ్యులు ప్రెసిడెంట్ గజ్జ వెంకటేశం, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఇచ్చిన మాట ప్రకారం జూనియర్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే రెగ్యూరైజేషన్ చేయాలని డిమాండ్ చేస్తూ వారికి మాజిటిఏ సంఘం తరుపున సంఘం మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జీటీఏ జనరల్ సెక్రటరి పి.వీరాచారి, హెచ్ఎన్కే ప్రెసిడెంట్ గుజ్జ వెంకటేశం, వరంగల్ జనరల్ సెక్రటరీ పీ.వీరచారి, వరంగల్ అసోసియేట్ ప్రెసిడెంట్ బి.కోటేశ్వర్, సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.




# పీపుల్స్ పార్టీ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షులుగా జన్ను రమేష్



ఎల్కతుర్తి ప్రభాతవార్త మే 12:
మండలంలోని దండపల్లి గ్రామానికి చెందిన జన్ను రమేష్ ను పీపుల్స్ పార్టీ ఆఫ్ ఇండియా హన్మకొండ జిల్లా అధ్యక్షులు ఎన్ను కునట్లు రాష్ట్ర అధ్యక్షులు పోతునూరి. సత్యనారాయణ రాష్ట్ర ఉపాధ్యక్షులు గడ్డం రఘు రమేష్ కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జన్ను రమేష్ మాట్లాడుతూ నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పీపుల్స్ పార్టీ అభివృద్ధి కోసం యువజన సంఘాలను ఏకతాటిగా నడుపుతూ చైతన్య పరస్థానాన్ని అలాగే పెద్దల ఆశీస్సులతో ముందుకు తీసుకువెళ్తానని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులతో పాటు మండల నాయకులు సురేష్ కుమార్ ఈరెల్లి కుమార్ పాల్గొన్నారు.

# వ్యవసాధరులపై నిర్లక్షం ఎందుకు

## మి టార్గెట్ ఎందుకు పూర్తి చేస్తాలేరని ఆగ్రహం

## సివిల్ సప్లై అధికారి పై మండిపడ్డ కలెక్టర్ సిక్తా పట్నాయక్



ఎల్కతుర్తి ప్రభాతవార్త మే 12:
మండలములోని బావు పేట్ సొసైటీ బ్యాంకు ఆధీనంలో వడ్ల కొనుగోలు కేంద్రంలో నడుస్తున్న ప్యాడి సెంటర్ ను తనికి చేసి మండల కేంద్రంలో ఉన్న వ్యవసాయ మార్కెట్ లో ఐకెపి సెంటర్లను పరిశీలించిన హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్. ప్యాడి సెంటర్లను తనిఖీ చేసి సివిల్ సప్లై అధికారి. డి సి ఓ వసంత లక్ష్మిని వివరాలను అడిగి తెలుసుకొని వ్యవసాయ దారులపై నిర్లక్షం ఎందుకు చేస్తున్నారని అన్నారు. మీకు ఇచ్చిన టార్గెట్ ఎందుకు పూర్తి చెయ్యడం లేదని అడిగి తెలుసుకున్నారు. 10 రోజుల క్రితం రైతులు తీవ్ర సంతృప్తికి లోనైనరాని వర్షా ప్రభావం వలన రైతులకు నష్టం వాటిల్లదని అన్నారు. ఐకెపి సొసైటీ సివిల్ సప్లయ్అదికారులు వెంట వెంటనే మిల్లులకు తదలించాలని చపించారు. కంటి వెలుగు కార్యక్రమన్ని పరిశీలించగా కంటి వెలుగు కోసం పేషెంట్లు ఎవ్వరూ లేనిది చూసి అసంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే నర్సరిని పరిశీ లించి మొక్కలను జాగ్రత్తగా చూడాలని ఎప్పటికప్పుడు నీళ్లు అందించాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమములో డిఆర్డిఓ శ్రీనివాస్ కుమార్ సివిల్ సప్లై అధికారి వసంత లక్ష్మి సొసైటీ బ్యాంక్ చైర్మన్ రవీందర్ గౌడ్ వై చైర్మన్ తంగడ నగేష్ పాల్గొన్నారు.



జనగామ వార్త

# ఘనంగా దుర్గామాత తిరుగుపండగ

స్టేషన్‌ఘన్‌పూర్, మే12 ప్రభాతవార్త : మండలంలోని తాటికొండ గ్రామంలో శ్రీకనకదుర్గమ్మ అమ్మ వారి తిరుగుపండుగ శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈసందం ర్భంగా గ్రామసర్పంచ్ చల్లా ఉమా దేవి, వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి దంపతులు, జడ్పీటీసీ మారపాక రవి దంపతులు అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం వారి ఆధ్వర్యంలో హుండీని లెక్కించారు. అమ్మవారికి కానుకలు, జాకెట్ ముక్కలు, చీరలు, ఒడిబియ్యం వేలంపాట వేయగా రూ6500 ఆదాయం రాగా, హుండీ లెక్కింపు ద్వారా వచ్చిన ఆదాయం రూ.45,070 ఆదాయం రాగా, మొత్తం ఆదాయం 51,570 లభి ంచినట్లు తెలిపారు. శ్రీకనక దుర్గ మ్మ అమ్మవారు ప్రతిష్ఠ పండుగను తిరుగుపండుగను విజయవంతం చేసినందుకు గ్రామ ప్రజలకు, గ్రామ కులసంఘాల పెద్దలకు, యువకులకు గ్రామ సర్పంచ్ చల్లా ఉమాసుధీర్‌రెడ్డి ప్రత్యేక ధన్య వాదాలు తెలియ చేశారు. అనం తరం ఆలయ ధర్మకర్తలు గ్రామ సర్పంచ్‌ను శాలువాతోటి సన్మానిం చారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ మారపాక రాములు, మాజీ సర్పంచ్ సనాది సంధ్యా రాణి, రాజు, వార్డుసభ్యులు రొయ్య ల కనకయ్య, బోయిని ఎల్లయ్య, ఉమ్మగోని రమరాజు, మారపాక పద్మనాగరాజు, పండుగ లక్ష్మీ అశోక్, మారపాక రేణుక ఎల్ల స్వామి, దామెర ఉపేంద్ర ఎల్లయ్య, బర్మా రాజయ్య, ఎడమ, లావణ్య రమేష్, పాల్గొన్నారు.



## తమ్మడపల్లి గ్రామం నుంచి బీజేపీలోకి పలువురి చేరిక



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : జఫర్‌గడ్ మండలంలోని తమ్మడపల్లి జి గ్రామానికిచెందిన వివిధ పార్టీల నాయకులు బీజేపీ నాయకులు బొజ్జపల్లి సుభాష్ సారథ్యంలో పార్టీ జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దశమంత్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పాక్ష నాయకులు ప్రజలను, ప్రజాసమస్యలను పట్టించుకోకుండా వారి ఇష్టం వచ్చినట్లుగా వ్యవహరిస్తున్నారని, బీజేపీ పార్టీ కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత మనందరిపై ఉందని గుర్తుచేశారు. ఎమ్మెల్యే రాజయ్యకు చిందులు, విందుల మీద ఉన్న శ్రద్ధ ప్రజలపై ఏనాడు లేదని ఆరోపించారు. అకాల వర్షాలతో రైతుల పంట నాశనం అయినప్పటికీ కనీసం స్పందచని ఎమ్మెల్యే రాజయ్య బీఆర్ఎస్ ప్రభుత్వం నష్టపోయిన రైతులకు తక్షణ సహాయం కింద పదివేల రూపాయలు మన నియోజకవర్గంలో ఎంతమందికి ఇచ్చావో లెక్కచెప్పాలన్నారు. కార్యక్రమం లో ఐలోని అంజిరెడ్డి, తౌటి సురేష్, ఎండి.వలీపాషా, శానబోయిన మహిపాల్, యాకస్వామి, యాదగిరి, మారెపల్లిరవి, రడపాక ప్రదీప్, బోయిన రాజు, ఆకుల క్రాంతికుమార్, ముక్కెర శ్రావణ్ పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్ వీఆర్ఏలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి



పాలకుర్తి, మే12 ప్రభాతవార్త : సీఎం కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా పలుమార్లు వీఆర్ఏలకు ఇచినచన హామీలను నిలబెట్టు కోవాలని వీఆర్ఏల సంఘం నాయకులు ప్రభుత్వ వైఖరికి నిరసనగా నల్లబ్యాడ్జీలు ధరించి శుక్రవారం తహసీల్దార్ పాల్‌సింగ్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఇచ్చిన పేస్కేల్ అర్హులైన వారికి ప్రమోషన్లు హామీలను అమలు చేయాలన్నారు గత ఏడాది మే నెల 12వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వీఆర్ఏలు అందరం నిరవధిక సమ్మె 80రోజులు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం మనుగోడు బై ఎలక్షన్లకు ముందు మాతో చర్చలు జరిపి అన్ని డిమాండ్లు త్వరలోనే పరిష్కరిస్తామంటే సమ్మె విరమింప చేసిందన్నారు. సంవత్సరం గడిచినా నేటి వరకు కూడా వీఆర్ఏల డిమాండ్లు ఒక్కటి కూడా ప్రభుత్వం నెరవేర్చలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పే స్కేల్ ఇతర న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని, లేనిచో మరొకసారి ఉద్యమం చేయడానికి సిద్ధమన్నారు. కార్యక్రమంలో సంఘం మండలశాఖ అధ్యక్షుడు మహేందర్, ఉపాధ్యక్షుడు రొడ్డ నర్సింగరావు, కార్యదర్శి మారెపల్లి ప్రవీణ్‌కుమార్, కోశాధికారి కట్లసుభాష్, బేబి రమేష్, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సబ్సిడీ జీలుగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయి

**-ఎంఏవో చంద్రకుమార్**

స్టేషన్‌ఘన్‌పూర్, మే12 ప్రభాతవార్త : వానకాలం 2023సంవత్సరానికి గాను జీలుగ విత్తనాలు సబ్సిడీలో అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయాధికారి చంద్రకుమార్ తెలిపారు. ఈసందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ 30కిలోల బ్యాగ్ అసలు ధర రూ.2407, సబ్సిడీ ధర రూ.1564, కాగా రైతు చెల్లించాల్సింది కేవలం రూ.843మాత్రమేనని వివరించారు. రైతులు జీలుగ



విత్తనాల కోసం తమ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి అలాగే మండల వ్యవసాయాది .కారిని సంప్ర దించాలని తెలి పారు. ఏవో-7288894727, ఏఈవోలు చాగల్లు-9133379362, నమిలిగొండ-91333070360, ఇవనపగూడెం-8328485900, తాటికొండ - 9133370358, స్టేషన్‌ఘన్‌పూర్ - 9133370357, శివునిపల్లి -9133370361 నంబర్లను సంప్రదించాలని ఆయన తెలిపారు.

## దుర్గామాత ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించిన శివకుమార్‌కు సన్మానం

రఘునాథపల్లి, మే12 ప్రభాతవార్త : దుర్గామాత అమ్మవారి ఉత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించిన సర్పంచ్ పోకల శివకుమార్‌ను, ఎంపీటీసీ ఉషారవిలను శుక్రవారం మండలకేంద్రంలోని శ్రీ బీరప్ప దేవస్థానం వద్ద ఆదర్శ యూత్ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నూతనంగా రేణుక ఎల్లమ్మ, పోచమ్మ, ముత్యాలమ్మ, మైసమ్మ, శ్రీవిజయ దుర్గామాత నూతనంగా దేవాలయాల నిర్మాణం చేపట్టి అన్నిదేవతల పండుగలను ఒకేసారి పదిరోజులపాటు ఘనంగా



నిర్వహించడం పట్ల వారు సంతోషం వ్యక్తంచేశారు. అంతేగాకుండా ఈ పదిరోజుల ఉత్సవాన్ని అన్ని తానై నడిపించిన సర్పంచ్ పోకల శివకుమార్‌ను వారు అభినందించారు. ఈసందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ పదిరోజుల పాటు గ్రామ దేవతల పండుగలను అమ్మవార్ల దయవల్ల గ్రామ ప్రజలందరి సహకారం వల్లనే నిర్వహించడం జరిగిందని ఆయన అన్నారు. ఇంత గొప్ప దుర్గామాత ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించడానికి సహకరించిన రఘునాథపల్లి గ్రామప్రజలకు కృతజ్ఞతలు తెలియచేశారు. అమ్మవార్ల కృపతో గ్రామంలో ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆదర్శ సభ్యులు, కురుమసంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పోచంపల్లిని మర్యాదపూర్వకంగా కలిసిన హన్మంతాపూర్ నాయకులు



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : జనగామ జిల్లా నర్మెట మండలంలోని హన్మంతాపూర్ గ్రామ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసినట్లు తెలిపారు. శుక్రవారం హన్మకొండ ఆర్ అండ్ బి గెస్ట్‌హౌస్‌లో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డిని నర్మెట మండలంలోని హన్మంతాపూర్‌కు చెందిన పార్టీ సీనియర్ నాయకులు గుడికందుల నరహరి, రెడ్డబోయిన రాజు, ఎల్లెబోయిన నరేష్, హెండిగ హరికృష్ణ, పెరబోయిన శ్రీధర్, పెరబోయిన నరేష్, మొగిలి నవీన్, కాల్వ శ్రీకాంత్, మొగిలి శ్రీకాంత్, రాయారపు రాజు, పన్నీరు అరవింద్, గొడ్డటి బాలస్వామి, ఏళ్ల బాయిన మహేశ్, విశ్వనాథుల హరిచారి, ఇరిగి క్రాంతి, లొంక శివ, రాయరపు నాగరాజు, ఎమ్మ మహేందర్, దూసరి రాజు, ఇరిగి ప్రవీణ్, ఇరిగి శాంతిబాబు, జి.వినోద్, సూర్య, ఉదయ్, గణేష్, చింటు తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ పార్టీ రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి



రఘునాథపల్లి, మే12 ప్రభాతవార్త : ఈనెల 27, 28తేదీలలో జఫర్‌గడ్‌లో జరిగే భారత కమ్యునిస్టు పార్టీ (సీపీఐ) జనగామ జిల్లాస్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని సీపీఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తక్కలపల్లి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. శుక్రవారం మండలకేంద్రంలో సీపీఐ పార్టీ జనగామ జిల్లా కార్యదర్శి వర్గం సభ్యులు కావటి యాదగిరి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా సీపీఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా రాజకీయ శిక్షణ తరగతులకు సంబంధించిన కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పార్టీ జనగామ జిల్లా కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే సిహెచ్.రాజారెడ్డి, సీపీఐ జిల్లా నాయకులు జనార్ధన్, ఆదిసాయన్న, సుగుణమ్మ, సొప్పరి సోమయ్య, ఆకుల శ్రీనివాస్, మడికంటి సోమయ్య, ముప్పిడి ఎల్లయ్య, చాడ ఎల్లయ్య, తూడి శ్రీనివాస్, కంబాల వెంకన్న, జఫర్‌గడ్ సీపీఐ పార్టీ మండల కార్యదర్శి జువారి రమేష్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

పాలకుర్తి, మే12 ప్రభాతవార్త : మండలకేంద్రానికి చెందిన చిట్యాల సోమక్క ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో బాధిత కుటుంబానికి శుక్రవారం రాపర్తి మంజుల ఆధ్వర్యంలో రూ.5వేలు ఆర్థికసాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న, యాదలక్ష్మీ, ఉపేంద్ర, చిట్యాల సంధ్యారాణి, శారద, గుడికందుల యాకలక్ష్మీ, సరిత, ఓరుగంటి అనిత, మాడరాజు అంజమ్మ, శారద కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# పదేల బియ్యం పక్కదారి

- యధేచ్ఛగా అక్రమ దందా
- రేషన్‌షాపు నుండి నేరుగా మిల్లులకు
- నెల వారి మామూళ్లు .. మత్తులో అధికారులు
- తూతూ మంత్రంగా తనిఖీలు
- పక్క రాష్ట్రాలకు తరలింపు

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :
పేదల ప్రజల కోసం రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యం పక్కదారి పడుతున్నాయి. సబ్సిడి బియ్యం రవాణాపై ప్రభుత్వం కఠిన ఆంక్షలు విధించినప్పటికీ,అధికారులు నెలవారి మామూల్లూ తీసుకొని,మత్తులో మునిగి తూతూ మంత్రంగా తనిఖీలు చేయడం అక్రమార్కులను కాసులు కురిపిస్తోంది. గ్రామాలు,పట్టణాలనే తేడా లేకుండా పేదల నుంచి పీడీఎస్ బియ్యాన్ని సేకరిస్తున్న దళిరులు రైస్ మిల్లులకు,పౌల్ట్రీ వ్యాపారులకు విక్రయిస్తున్నారు. మహారాష్ట్ర,కర్ణాటక,చత్తీస్ ఘడ్ రాష్ట్రాలలోని పలు జిల్లాలకు యథేచ్ఛగా రేషన్‌బియ్యం అక్రమంగా రవాణా చేయడం నిత్య కృత్యంగా మారింది. అధికారులు, నామమాత్రంగా ఒకటి,రెండు చోట్ల లారీలను, ఇతర వాహనాలను సీజ్ చేస్తూ నామమాత్రపు కేసులతో మమ అనిపిస్తున్నారు.

### కరోనాతో పెరిగిన బియ్యం కోటా..

సాధారణ పరిస్థితుల్లో ప్రజల ఆహార భద్రత కోసం,కొవిడ్ విపత్కర పరిస్థితుల కారణంగా ఉపాధి కోల్పోయిన పేదల కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఉచిత బియ్యాన్ని పంపిణీ చేస్తున్నాయి. కొవిడ్ కాలం నుంచి కోటాను పెంచి రేషన్ బియ్యాన్ని పంపిణీ చేస్తున్నాయి. అదే సమయంలో తెల్లకార్డు ఉన్న లబ్ధిదారు లందరూ రేషన్ బియ్యాన్ని తమ రోజువారీ ఆహారంగా వినియోగంచడం లేదన్న విషయం తెలిసిందే. దీంతో ప్రజల వద్ద రేషన్ బియ్యం పేరుకు పోతున్నాయి. దీంతో లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళుతున్న దళారుల ఇంటింటికీ తిరిగి రేషన్ బియ్యాన్ని సేకరిస్తున్నారు. రూ.8 నుంచి రూ.10 మధ్యన కిలోచొప్పున కొనుగోలు చేసి అదే బియ్యాన్ని రైసు మిల్లర్లకు కిలో రూ.12 నుంచి రూ.15 చొప్పున విక్రయిస్తున్నారు.

### అధికారుల అండదండలు..

అక్రమ రేషన్ బియ్యం దందాకు అధికారుల అండదండలు పుష్కలంగా ఉన్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. సీఎంఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్) అనుమతి పొందిన చాలా వరకు రైస్ మిల్లులు తమ మిల్లుల లేబుల్‌పై ఉన్న గన్నీ బస్తాలు తెచ్చుకుని రీసైక్లింగ్ చేసిన రేషణ్ బియ్యాన్ని తిరిగి ఎఫ్ సీఐకి లేవీ బియ్యం కోటా కింద అంటగడుతున్నారన్న ఆరోపణలు వినిసిస్తున్నాయి. ప్రభుత్వం సీఎంఆర్ కోసం ఇచ్చిన ధాన్యాన్ని బయట మార్కెట్లో అధిక ధరలకు విక్రయించుకుని తక్కువ ధరకు రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసి తమ మిల్లుపేరుతో ఉన్న లేబుల్ బస్తాల్లో నింపి ఎఫ్ సీఐకి ఇస్తున్నట్లు ఆరోపణలున్నాయి. కొన్నిచోట్ల మిల్లుల యజమానులు నేరుగా రేషన్ దుకాణాల నుంచే బియ్యాన్ని మిల్లులకు తరలిస్తూ రీసైక్లింగ్ చేసి కోట్లలో సొమ్ము చేసుకుంటున్నట్లు తెలుస్తోంది.

### చౌకగా కొని..అధిక రేటుకు విక్రయాలు

సేకరించిన రేషన్ బియ్యాన్ని నూకలు,పిండిగా మార్చి రాష్ట్రంలోని పౌల్ట్రీఫాంలకు తరలిస్తున్నట్లు సమాచారం.పౌల్ట్రీ సంస్థలకు రేషన్ బియ్యాన్ని రూ.16 నుంచి రూ.26 కు విక్రయిస్తున్నట్లు తెలుస్తోంది. అలాగే పక్క రాష్ట్రాలకు అక్రమంగా తరలిస్తూ కోట్ల రూపాయలను అర్జిస్తున్నారు. దీంతో మూడు పువ్వులు ఆరు కాయలుగా అక్రమ బియ్యం దందా నడుస్తుంది. రేషన్ బియ్యం అక్రమ రవాణా,రీసైక్లింగ్ దందాపై ఉక్కుపాదం మోపుతున్నామని పైకి చెబుతున్న పౌరసరఫరాల శాఖ అధికారులు లోపాయి కారిగా అక్రమార్కులకు అండగా నిలుస్తున్నారన్న ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. సివిల్ సర్లయ్ అధికారులు,టాస్క్ ఫోర్స్ బృందాలు ఎన్నిసార్లు దాడులు చేసి రేషన్ బియ్యం రీసైక్లింగ్ పట్టుకుంటున్నా దందా మాత్రం ఆగడం లేదు. లేవీ ముసుగులో సాగుతున్న అక్రమ దందాపై అధికారులు దృష్టి పెట్టకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. రేషన్ షాపుల వారితో దళారులు నేరుగా బియ్యం సేకరిస్తూ అక్రమ దందా నడిపిస్తూ కోట్లకు పడగలెత్తుతున్నారు.

### పట్టుబడినా ఆగని దందా

కాల్వశ్రీరాంపూర్ మండలంలో 24 గ్రామ పంచాయతీల పరిధిలో 24 రేషన్ దుకాణాలు ఉన్నాయి. మండలంలో పోలీసు అధికారులు ఎన్నోమార్లు రేషన్ బియ్యం తరలిస్తున్న వాహనాలను పట్టుకున్నప్పటికీ అక్రమ బియ్యం దందా ఆగడం లేదు. మండలానికి చెందిన ఓ వ్యాపారి,గ్రామాల్లో ఇంటింటికి తిరిగి బియ్యం సేకరిస్తున్న దళారుల వద్ద అదే విధంగా స్థానిక రేషన్ డీలర్ల వద్ద 11 నుండి 13 రూపాయల చొప్పున రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేస్తున్నట్లు సమాచారం,కొందరు రేషన్ డీలర్లు నేరుగా లబ్ధిదారులకు 7 నుండి 8 రూపాయల చొప్పున డబ్బులు ఇచ్చి 11 రూపాయలకు అమ్ముకుంటూ కొత్త దందాకు తెరలేపుతున్నట్లు సమాచారం. ఇలా మండలంలో అక్రమ బియ్యం వ్యాపారం జోరుగా సాగుతోంది. టన్నుల కొద్ది బియ్యాన్ని రవాణా చేస్తూ అత్యంత సులువుగా లక్షలు వస్తుండడంతో చెలరేగిపోతున్నారు.ఇదంతా అధికారులకు నెలవారిగా మామూళ్ల అండదండలతోనే అటువైపు కన్నెత్తి చూడడం లేదన్న ఆరోపణలున్నాయి. ఇప్పటి వరకు పట్టుబడిన అక్రమ రేషన్‌బియ్యాన్ని పోలీసులే పట్టుకోవడాన్ని చూస్తుంటే ఎన్ ఫోర్స్ మెంట్ అధికారుల పనితీరు ఎలా ఉందో తెలుస్తోంది. గతంలో అక్రమ వ్యాపారం చేస్తూ పట్టుబడిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వారికి మరింత అదనుగా మారంది.

## పాలకుర్తి వార్త



## నిరుపేద సంస్కృతిక కళాకారుని కుటుంబాన్ని పరామర్శించిన తోట ఆగయ్య, మంత్రి పీఏ మహేందర్‌రెడ్డి

తంగళపల్లి, ప్రభాతవార్త :
నిరుపేద సాంస్కృతిక సారధి కళాకారుడు గుగ్గిళ్ళ పర్శరాములు తండ్రి గుగ్గిళ్ల రాజయ్య అనారోగ్యంతో గత కొన్ని రోజుల క్రితం మృతిచెందగా పర్శరాములు కుటుంబ సభ్యులను జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు తోట ఆగయ్య, మంత్రి కేటిఆర్ వ్యక్తిగత పీఏ మహేందర్‌రెడ్డి, ఎల్లారెడ్డిపేట జడ్పీటీసీ చీటి లక్ష్మణరావు, సెస్ డైరెక్టర్ వరుస కృష్ణహరిలు పరామర్శించారు. ఈ మేరకు ఇంటి పెద్ద దిక్కును కోల్పోవడం బాధాకరమని అన్నారు. వీరి వెంట అమర్‌రావు, రాజేశ్వరరావు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జేఎస్ఆర్ తరపున పుస్తెమట్టెల వితరణ



ముస్తాబాద్, ప్రభాతవార్త :
చిప్పలపల్లి గ్రామానికి చెందిన నకిర్తి రాజవ్వ-రాజయ్య దంపతుల కూతురు అఖిల వివాహం ఉన్నందున ఇట్టి విషయాన్ని ఏయంసి వైస్ చైర్మన్ కొమ్మటి రాజమల్లు ఎంపీపీ జనగామ శరత్‌రావు(జేఎస్ఆర్) దృష్టికి తీసుకెళ్ళగా వెంటనే స్పందించి ఆ యువతి వివాహానికి పుస్తె మట్టెలను వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో పురం మాధవరెడ్డి, జంగబాల్‌రెడ్డి, పారుపల్లి నాంపల్లి, మేకల లింగం, మేకల రమేష్, మేకల భిక్షపతి, చందన అంజయ్య, పోతారం సతీష్, తదితరులు పాల్గొనగా, ఆ కుటుంబ సభ్యులు ఎంపీపీ జనగామ శరత్‌రావుకు ధన్యవాదాలు తెలిపారు.

## నర్సుల దినోత్సవ వేడుకలు



కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :
మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో శుక్రవారం నర్సుల దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు మహేందర్, శ్రీనివాస్,హెచ్ఈవో శ్రీనివాస్ వినీత్, హెడ్ నర్స్ విజయ,హెల్త్ సూపర్వైజర్ సరోజన,స్టాప్ నర్సులు శ్వేత,విజయ,భారతి,సుజాత,ల్యాబ్ టెక్నీషియన్ శ్రీదేవి,తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న వీవోఏల సమ్మె

చందుర్తి, ప్రభాతవార్త :
వేతనాలు పెంచాలని కోరుతూ వీవోఏలు శనివారం నుండి సమ్మె కొనసాగిస్తుండగా వీరి ఆందోళన శుక్రవారంతో ఏడవరోజుకు చేరుకుంది. 3900 వేతనంతో పూట గడవడం కష్టంగా మారిందని వేతనాలను 26 వేలకు పెంచాలని వివోఏల సంఘం అధ్యక్షురాలు స్వరూప, కార్యదర్శి వినోద ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యురాలు మమత, పద్మ, రజిత, అజిత, గంగ, శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.

## మిల్లర్లకు సహకరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి



ఎలిగేడు,ప్రభాతవార్త :
తెలంగాణ ప్రభుత్వం ఎలాంటి తరుగు లేకుండా వడ్లు కొనుగోలు చేస్తున్నామని గొప్పలు చెప్పుకోవడం తప్ప క్షేత్రస్థాయిలో అధికారులు మిల్లర్లతో కుమ్మక్కై రైతులను మోసం చేస్తున్నారని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ రావు అన్నారు. శుక్రవారం జూలపల్లి వరి కొనుగోలు కేంద్రాన్ని సర్పంచి కుంటూరు రాజన్నతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఐకెపి సెంటర్లతో తాలుతరువు పేరుతో బస్తకు నాలుగు నుండి ఐదు కిలోలు కట్ చేస్తూ రైతులను నట్టేట ముంచుతున్నారని విమర్శించారు. పర్యవేక్షించవలసిన సివిల్ సప్లై రెవెన్యూ అధికారులు మిల్లర్లతో కుమ్మక్కై లంచాలకు మరిగి తూతూ మంత్రంగా తనిఖీలు పబ్బం గడుపుకుంటున్నారని అన్నారు. వీర వెంట బిజెపి జిల్లా అధ్యక్షుడు రావుల రాజేందర్,అసెంబ్లీ కన్వీనర్ సంతోష్,జూలపల్లి ఉపసర్పంచ్ కొప్పుల మహేష్;నాయకులు రాజన్నపటేల్,భీమారం గుమ్మడి శంకరయ్య,పొన్నం వెంకటేష్, మహిపాల్‌రెడ్డి, చిలుక తిరుపతి,మనోజ్,ప్రసాద్‌లు ఉన్నారు.

## ఫామ్ అయిల్ పంటపై అవగాహన

గంగాధర ప్రభాతవార్త:



గంగాధర మండలం ఉప్పం మల్యాల, గట్టుబుత్కూర్, చెర్లపల్లి, గోపాల్‌రావుపల్లి, నర్సింహులపల్లి గ్రామాలలో ఫామ్‌అయిల్ పంట గురించి వ్యవసాయ అధికారి రాజు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు ఫామ్ అయిల్ పంట గురించి రైతులకు సమగ్రముగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో హెచ్ఒ., ఎఇఒ, ప్రతినిధులు, రైతులు పాల్గోన్నారు.

## కార్యకర్తలకు అండగా కాంగ్రెస్ పార్టీ



రామడుగు ప్రభాతవార్త:
ఆపద సమయంలో కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా నిలుస్తుందని చొప్పదండి నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మేడిపల్లి సత్యం అన్నారు. శుక్రవారం మండలంలోని రాంచంద్రపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త ఎగుర్ల మల్లేశం కొద్ది రోజులు క్రితం ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో మరణించగా వారి కుటుంబ సభ్యులకు రెండు లక్షల ప్రమాద బీమా చెక్కును కాంగ్రెస్ నాయకులతో కలిసి మెడిపల్లి సత్యం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ అంటే నాయకుల పార్టీ కాదని కార్యకర్తల కుటుంబాలు అనుకొని పరిస్థితుల్లో ఇబ్బందులు పడితే వారికి అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కొల రమేష్, పులి ఆంజనేయులు, రాములు గౌడ్, పంజాల శ్రీనివాస్, రాజేష్ కన్నా, అంజయ్య, శంకర్, శేఖర్, కనుకయ్య, మహేందర్, పాల్గోన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## డిఎంఎస్‌కు ఘన సన్మానం

*భూపాలపల్లి, మే12, ప్రభాతవార్త*



డిఎంఎస్ (బెంగుళూరు)జోన్ భాద్యతలు స్వీకరించిన ఇనుముల సత్యనారాయణను భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు శాలువా కప్పి ఘనంగా సన్మానం చేశారు. స్థానిక జీఎం కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో డిఎంఎస్ సత్యనారాయణను పలువురు సింగరేణి అధికారుల సమక్షంలో జీఎం సన్మానించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ ఇనుముల సత్యనారాయణ సింగరేణి సంస్థలో వివిధ హోదాలలో అధికారిగా పనిచేసి డీడీఎంఎస్, డీఎంఎస్ పదోన్నతి పొందటం పట్ల అభినందించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి అధికారులు బి వెంకటయ్య, ఎస్ కవీంద్ర, జివెల్ ప్రసాద్, అజ్మీర తుకారాం, బి కృష్ణప్రసాద్, కుమారస్వామి, బి శ్రీనివాస్, బిక్షమయ్య, జాకీర్ హుస్సేన్, బి వెంకట్రావ్, రాంభరోస్ మొహతా పాల్గోన్నారు.

## సింగరేణి ఆద్వర్యంలో పర్యావరణంపై అవగాహన

*భూపాలపల్లి, మే12, ప్రభాతవార్త*




సింగరేణి జీఎం కార్యాలయం ఆవరణలో శుక్రవారం పర్యావరణ హిత జీవణశైలిపై అవగాహన, ప్రతిజ్ఞ నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, రీజినల్ ఆఫీస్ వరంగల్ వారి ఆదేశాల మేరకు భూపాలపల్లి ఏరియాలో సింగరేణి ఆద్వర్యంలో జీఎం కార్యాలయంలో అధికారులు, ఉద్యోగులు ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి అధికారులు బి వెంకటయ్య, ఎస్ కవీంద్ర, జివెల్ ప్రసాద్, అజ్మీర తుకారాం, బి కృష్ణప్రసాద్, కుమారస్వామి, బి శ్రీనివాస్, క్రాంతికుమార్, మౌనిక, యూనియన్ నాయకులు బడితెల సమ్మయ్య, జక్కిరెడ్డి పాల్గోన్నారు.

## విద్యాశాఖ మంత్రిని కలసిన గ్రంధాలయ చైర్మన్

*భూపాలపల్లి, మే12, ప్రభాతవార్త*



రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్చం అందజేశారు. అబిడ్స్‌లో తెలంగాణ పరిషత్, తెలంగాణ పౌర గ్రంధాలయాల శాఖ ప్రధాన కార్యాలయాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి మంత్రి సబితా ఇంద్రారెడ్డి, టిఎస్ఈడబ్ల్యూఐడిసి చైర్మన్ శ్రీధర్‌రెడ్డిని తెలంగాణ గ్రంధాలయ పరిషత్ చైర్మన్ ఆయాచితం శ్రీధర్‌తో కలసి బుర్ర రమేష్ సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ గోవింద్ నాయక్ పాల్గోన్నారు.

# చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం

**నూతన నిర్మాణ పనులపై అసంతృప్తి**
**పిహెచ్‌సి కాంపౌండ్ వాల్‌కు 25 లక్షలు**
**మొగుళ్లపల్లి మండలంలో కలెక్టర్ పర్యటన**

*మొగుళ్లపల్లి, మే12, ప్రభాతవార్త*





జిల్లాలో చివరి గింజ వరకు నాణ్యమైన ధాన్యం మద్దతు ధరపై కొనుగోలు చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా అధికారులను ఆదేశించారు. శుక్రవారం మొగుళ్లపల్లి మండల కేంద్రంలో ఆదునిక వ్యవసాయ గిడ్డంగి కేంద్రంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం, ఎల్లారెడ్డిపేటలోని మొక్కజొన్న కొనుగోలు కేంద్రం, ప్రాధమిక ఆరోగ్య కేంద్రంను సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల వద్ద నుండి సకాలంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. గత సంవత్సరంలో మొగుళ్లపల్లిలోని కొనుగోలు కేంద్రం నుండి 11 వేల క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేశామని, 50 శాతం కంటే అధికంగా ఇంకా కోతలు జరుగలేదని రైతులు, అధికారులు వివరించారు. ధాన్యం కొనుగోలు చేసిన రైతుల నుండి వివరాలు త్వరితగతిన ఓపిఎంఎస్ యాప్‌లో నమోదు చేసి సకాలంలో రైతులకు చెల్లింపులు చేయాలని, కొనుగోలు చేసిన ధాన్యంను ఎప్పటి కప్పుడు సంబందిత మిల్లులకు తరలించాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రాధమిక ఆరోగ్య కేంద్రంను ఆకస్మిక తనిఖీ చేసి ఔషద గిడ్డంగిలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుకోవాలని పాము కాటు సంబందిత వ్యాక్సిన్ మందుల స్టాక్ వివరాలు తెలుసుకొని ,రానున్న వర్షాకాలంలో పాముకాటు సంఘటనలు జరిగే అవకాశం ఉన్నందున ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. పిహెచ్‌సి కాంపౌండ్ వాల్ కూలిపోతున్నందున నూతనంగా నిర్మించటం కోసం నిధులు మంజూరు చేయాలని వైద్యులు కోరగా 25 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో పిచ్చి మొక్కలను తొలగించాలని సూచించారు. పిహెచ్‌సిలో నూతనంగా నిర్మిస్తున్న యోగా సెంటర్, వైద్యుల క్వార్టర్స్ భవన నిర్మాణ పనులను పరిశీలించారు. నాణ్యత లోపాలను గుర్తించి సరి చేసిన తర్వాత బిల్లులు చెల్లించాలని కలెక్టర్ సంబందిత అధికారులను ఆదేశించారు. నర్సుల దినోత్సవం సందర్భంగా పిహెచ్‌సిలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని ఎల్లారెడ్డిపల్లిలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రంను పరిశీలించి అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. ఈ పర్యటనలో డీసీఓ మద్దిలేటి, తహసీల్దార్ సమ్మయ్య, డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ శ్రీరాం,



మెడికల్ ఆఫీసర్లు పాల్గోన్నారు.

## ఆర్‌అండ్‌ఆర్ పిడిఎఫ్ ఫైనల్ జాబితా ప్రచురణ

*మల్హార్‌రావు, ప్రభాతవార్త*

మండల కేంద్రమైన తాడిచర్లలో టియస్ జెన్కో ఉపరితల బొగ్గు గని క్రింద ఇండ్లు కోల్పోయిన తాడిచర్ల ఎస్సీ కాలని మరియు కాపురం గ్రామాలకు చెందిన మైనర్ టూ మేజర్ స్పెషల్ ఆర్‌అండ్‌ఆర్ ప్యాకెజి అవార్హైన 18, తాడిచర్ల ఎస్సీ కాలనీలో 36మంది పేర్లతో కూడిన ఫైనల్ జాబితాను జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా ఆదేశాల మేరకు తహశీల్దార్ ఎంపిడిఓ గ్రామ పంచాయితీ కార్యాలయాల్లో ప్రచురించినట్లు తహశీల్దార్ శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కోన్నారు. ఓసిపి ఏర్పాటులో భాగంగా కాపురం తాడిచర్ల గ్రామాల్లో ఆర్‌అండ్‌ఆర్ జాబితాలో నోటిఫికేషన్ ప్రచురించిన నాటికి 18 సంవత్సరాలు నిండిన లబ్దిదారులకు ప్రస్తుతం 18 సంవత్సరాలు నిండిన లబ్దిదారులను గుర్తించి ఫైనల్ జాబితాను ప్రచురించినట్లు తెలిపారు. కాగ ఫైనల్ జాబితాలో అభ్యంతరాలు ఉంటే భూపాలపల్లి ఆర్డీఓ కార్యాలయంలో ధరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు.

## రైతులు అధైర్య పడొద్దు

*గణపురం, మే 12, ప్రభాతవార్త*

రైతులు అధైర్య పడవద్దని, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని గణపురం ప్రాథమిక వ్యవసాయ సహకరా సంఘం చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి అన్నారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండలంలోని ఒద్దులపల్లె, గాంధీనగర్, గణపురం గ్రామాల్లో స్థానిక సర్పంచ్‌లతో కలిసి ప్రారంబించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రైతులు ఎవరు అధైర్య పడొద్దని రైతులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం ఉంటుందని చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు. కొనుగోలు నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు సమస్యలు ఉన్న వెంటనే నాకు గాని పాలక వర్గం దృష్టికి గాని తీసుకురావాలని రైతులకు సేవ చేయడానికి నిరంతరం 24 గంటలకు అందుబాటులో ఉంటామని చైర్మన్ అన్నారు. వారి వెంట వైస్ చైర్మన్ సిరిగినేని బాబురావు, డైరెక్టర్ తూర్పొనూరి రమేష్ గౌడ్, గుర్రం సురేష్ సర్పంచ్‌లు నారగాని దేవేందర్ గౌడ్, ఒద్దుల విజయ మాధం మమత ఎంపిటిసి మోటపోతుల శివశంకర్‌గౌడ్, ఏఈఓ సోని మౌనిక సీఈఓ విజయ్. కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కల్లాల్లో ధాన్యం ప్రభుత్వం తక్షణమే కొనుగోలు చేయాలి

*ములకలపల్లి, మే 12 ప్రభాతవార్త :*

కల్లాల్లో ఉన్న ధాన్యం ప్రభుత్వం తక్షణమే కొనుగోలు చేయాలని తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి రవికుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయనసందర్శించి మాట్లాడారు. అకాల వర్షాలకు తగిచిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తామని చెప్పి రైతులను మోసం చేశారని ఆరోపించారు. ధాన్యం కొన్ని రోజులుగా వరి కల్లాల్లోనే ఉన్నా ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. దళారులు ఇదే అదునుగా తీసుకుని రైతుల వద్ద ఉన్న ధాన్యాన్ని క్వింటా రూ.1700 కొనుగోలు చేస్తూ రైతులను దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. రైతులను మోసం చేస్తే సహించబోమన్నారు. దళారీ దోపిడీదారులను అరికట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే రైతుల వద్ద ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, లేనిపక్షంలో రైతుసంఘం ఆధ్వర్యంలో రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ముదిగొండ వెంకన్న, పువ్వాల పవిత్రన్, మల్లయ్య, శ్రీను, నర్సమ్మ, మంగమ్మ, చిట్టెమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా నూతన దివ్యాంగ సంక్షేమాధికారిగా సబిత

*కొత్తగూడెం టౌన్, మే 12 - ప్రభాతవార్త:*

జిల్లా నూతన దివ్యాంగ సంక్షేమాధికారిగా సబిత బాధ్యతలు చేపట్టిన సందర్భంగా టీవీపీఎస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. టీవీపీఎస్ ఆధ్వర్యంలో గుండపనేని సతీష్ ఆధ్వర్యంలో ఆమెకు శాలువ కప్పి పుష్పగుచ్చాలు అందించారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 25 వేల మంది దివ్యాంగులు ఉన్నారని, విద్య, వైద్యం, ఉపాధిలో అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, వాటి పరిష్కారానికి కృషి చేయాలని విన్నవించారు. డీడబ్ల్యూవో సబిత మాట్లాడుతూ... జిల్లా వ్యాప్దంగా దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి మార్గాలు చూపిదానదమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాటి నాగేశ్వరరావు, సున్నం కరుణాకర్‌లు పాల్గొన్నారు.

## శాంతిప్రేమకు చిహ్నాలుగా నర్స్ సేవలు
### -మంత్రి సత్యవతిరాథోడ్




*మహబూబాబాద్, మే12, ప్రభాతవార్త*

శాంతి ప్రేమకు చిహ్నాలుగా నర్సుల సేవలు చిరస్థాయిగా గుర్తుండిపోతాయని గిరిజన సంక్షేమ, మహిళ శిశుసంక్షేమశాఖ మంత్రి సత్యవతిరాథోడ్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లాకేంద్రంలోని గిరిజన భవన్‌లో నైటింగేల్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని నర్సింగ్ కళాశాల సిబ్బంది ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ శశాంకతో కలసి మంత్రి నైటింగేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన మంత్రి మాట్లాడుతూ.. డాక్టర్‌లు వైద్యం అందిస్తే నర్సులు వైద్యంతోపాటు సేవలు కూడా అందించడం గొప్ప విషయం అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 2నర్సింగ్ కళాశాలలు మాత్రమే ఉండేవని రాష్ట్రం ఆవిర్భవించాక 33నర్సింగ్ కళాశాలలు మంజూరు చేసుకున్నామన్నారు. విద్యార్థులు వృత్తిలో పరిపూర్ణత పొందాలని మొదటి బ్యాచ్ మంచి బ్యాచ్‌గా పేరు తెచ్చుకోవాలన్నారు. తదనంతరం వచ్చే విద్యార్థులకు స్ఫూర్తిగా నిలవాలన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని కళాశాలలో 58మంది నర్సింగ్ విద్య అభ్యసిస్తున్నారని, వారందరు ఉత్తమ విద్యార్థులుగా నిలువాలని, ఉద్యోగాల కోసం ఇతర దేశాలకు వెళ్లాల్సిన పనిలేదనిన రాష్ట్రంలోనే మంచి ఉద్యోగ అవకాశాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎం.లీల, వైస్‌ప్రిన్సిపాల్ జోస్న, ఆర్సివో రాజ్యలక్ష్మి, అడ్మిన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక మాద్యమాల ద్వారా మోసపోవద్దు
### -జిల్లా ఎస్పి శరత్‌చంద్రపవార్

*మహబూబాబాద్, మే12, ప్రభాతవార్త*



ఫెసుబుక్,ఇన్‌స్ట్రాగ్రామ్ వంటి తదితర సామాజిక మాద్యమాలలో వినియోగదారులను ఆకర్షించేందుకు అనేక ఆఫర్‌లు పెట్టి నమ్మిస్తారని ప్రజలు ఎవరుకూడా మోసపోవద్దని జిల్లా ఎస్పి శరత్‌చంద్రపవార్ తెలిపారు. ఎవరైనా మీకు లాటరీ వచ్చిందని, జాబ్ ఇప్పిస్తామని, విలువైన వస్తువులు తక్కువ ధరకు ఇప్పిస్తామని పోస్టులు చేయడంగాని, మెసెజ్‌లు చేయడంగాని చేస్తే అటువంటి వారిపట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. అవి ఇప్పించకపోగా తిరిగి మన దగ్గర నుండే డబ్బులు వసూలు చేస్తారన్నారు. సైబర్ మోసగాళ్ల నుండి రక్షించుకోవాలంటే సోషల్‌మీడియా వేదికల ద్వారా వచ్చే అనధికారిక ప్రకటనలను నమ్మి మోసపొవద్దన్నారు. ఎవరైనా అలాంటి వారు మిమ్మల్ని సంప్రదిస్తే 1930కి ఫోన్‌గాని, సైబర్‌క్రైమ్ పోలీసులకు గాని సమాచారం ఇవ్వాలన్నారు.

## కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలి



*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, మే12, ప్రభాతవార్త*

గత 14రోజులుగా సమ్మె చేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే రెగ్యులర్ చేసి వారికి ఉద్యోగభద్రత కల్పించాలని ఐఎఫ్‌టియు నాయకులు లింగన్న అన్నారు. శుక్రవారం కార్యదర్శుల సమ్మె శిభిరానికి చేరుకొని వారికి సంఘీబావం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రొబిషన్ పిరియడ్ పూర్తి అయినప్పటికీ వారిని రెగ్యులర్ చేయకపోవడం బాధాకరం అన్నారు. ఉద్యోగ సమయంలో ఇచ్చిన హామిని వెంటనే అమలు చేయాలన్నారు. ఆయన వెంట సంఘం నాయకులు ఉన్నారు.

## నూతన డిపిఆర్‌వోగా రాజేంద్రప్రసాద్

*మహబూబాబాద్, మే12, ప్రభాతవార్త*



జిల్లా నూతన డిపిఆర్‌వోగా రాజేంద్రప్రసాద్ శుక్రవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. హన్మకొండ నుండి మహబూబాబాద్‌కు బదిలీపై వచ్చినట్లు పెర్కొన్నారు. శాఖపరమైన విధులను సక్రమంగా కొనసాగిస్తూ అందరికి అందుబాటులో ఉంటానన్నారు.

## నిబంధనలకు విరుద్దంగా నిర్మాణాలు
### -చోద్యం చూస్తున్న మున్సిపల్ అధికారులు



*మహబూబాబాద్, మే12, ప్రభాతవార్త*

మున్సిపాలిటీలో నిబందనలకు విరుద్దంగా భవన నిర్మాణాలు చేస్తుంటే మున్సిపల్ అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారు. మున్సిపాలిటీ నడిబొడ్డున 33వ వార్డు నెహ్రూసెంటర్ నుండి పత్తిపాక వెళ్లే రోడ్డుకు ఆనుకొని నూతన భవన నిర్మాణాన్ని నిబందనలకు విరుద్దంగా నిర్మిస్తున్నారు. నిత్యం మున్సిపాలిటీ అధికారులు, సిబ్బంది దానిని చూస్తూ నిర్లక్ష్యంగా వ్యవరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ నిబందనల ప్రకారం రోడ్డు నుండి 5.1/2 ఫీట్లు సెట్‌బ్యాక్ చేసి నిర్మించాలనే నిబందన ఉండగా రోడ్డుకు ఆనుకొని భవన నిర్మాణం చేస్తున్నారు. మరో వైపు కూడా రోడ్డు ఉండగా దానిని ఆనుకొని నిర్మాణం చేపడుతున్నారు. అదిగాక నూతన నిర్మాణానికి చుట్టూ 3.1/2ఫీట్లు సెట్‌బ్యాక్ చేయాలనే నిబందన ఉన్నా దానిని పట్టించుకోకుండా నిర్మాణం చేస్తున్నారు. దానిలోనే బోరు బావి పిల్లర్‌కు రోడ్డుకు మద్యలో ఏర్పాటు చేశారని ఇదంతా చూస్తున్న మున్సిపల్ అధికారులు తమకు పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. ఇట్టి నిర్మాణం గురించి శుక్రవారం ఉదయం టౌన్ ప్లానింగ్ అధికారికి ఫోన్‌చేయగా నేను వెళ్లి చూసి వెంటనే సమాచారం ఇస్తానని చెప్పి శానిటైజర్ వర్కర్‌లను పంపించి అన్ని కోలతలు సజావుగానే ఉన్నాయని వారు చెపుతున్నారు. శానిటైజర్ వర్కర్లకు ప్రభుత్వ నిబందనల గురించి ఏం తెలుసని ప్రజలు చర్చించుకుంటున్నారు. వెంటనే అధికారులు విచారణ చేపట్టి ప్రభుత్వ నిబందనలకు లోబడి నిర్మాణాలు చేసేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

***-టౌన్ ప్లానింగ్ అధికారి వివరణ:*** మున్సిపాలిటి నిబందన గురించి వివరణ అడగగా నాకు తెలియదు అది తహశీల్దారు ఆదీనంలో సైట్ ఇన్‌స్పెక్షన్ ఉంటదని తర్వాత వివరాలు మా దగ్గరకు వస్తాయని, ఆన్‌లైన్‌లో చూసి చేపుతానని తెలిపాడు.

## పరీక్షలు పకడ్బందీగా నిర్వహిస్తాం

*మహబూబాబాద్, మే12, ప్రభాతవార్త*



జిల్లాలోని జూన్ 11న నిర్వహించే గ్రూప్-1 పరీక్షలకు పకడ్భందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు. శుక్రవారం ఐడిఒసిలోని కలెక్టర్ సమావేశమందిరంలో అదనపు కలెక్టర్ డేవిడ్‌తో కలసి గ్రూప్-1 పరీక్షలకు ఏర్పాట్లపై సంబందిత అధికారులతో సమీక్షించారు. 5592మంది పరీక్ష వ్రాస్తున్నారని అందుకు మహబూబాబాద్, తొర్రూరు, మరిపెడలో సుమారు 18సెంటర్‌లలో ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. పరీక్ష కేంద్రాలను పర్యవేక్షించి అనుకూలంగా ఉన్నవాటినే ఎంపిక చేయాలని, ప్రతి గదిలో డ్యూయల్‌డెస్క్‌లు తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఆర్డివోలు కొమురయ్య, రమేష్, కళాశాలల చీఫ్ సూపరింటెండెంట్‌లు తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన ప్రదీప్‌రావు

*ప్రభాతవార్త-పోచమ్మమైదాన్‌ప్రతినిధి:*

తూర్పు నియోజకవర్గంలోని కరీమాబాద్‌కు చెందిన చింతకింది సాంబయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించిన అనంతరం క్రిస్టియన్ కాలనీకి చెందిన పోగుల పరంజ్యోతి ఇటీవల అనారోగ్యంతో మరణించిన విషయం తెలిసి వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించిన బిజెపి రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు లూథర్ మార్టిన్ కందిమల్ల మహేష్, సైనిష్, స్థానిక పెద్దలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## కొనుగోలు కేంద్రంలో రైతును మోసం చేస్తే చర్యలు
### -వ్యవసాయ సహకార సంఘ చైర్మన్ నాయిని రంజిత్



*మహబూబాబాద్ రూరల్, మే12, ప్రభాతవార్త*

ఆరుగాలం కష్టపడి పండించిన ధన్యాన్ని రైతు కొనుగోలు కేంద్రాల్లో విక్రయాలు చేసే సమయంలో మోసం చేస్తే చర్యలు తీసుకుంటామని వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ నాయిని రంజిత్ అన్నారు. శుక్రవారం మండలంలోని కంబాలపల్లి గ్రామంలో సోసైటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ సంద వీరన్నతో కలసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రైతులు కూడా ధన్యాన్ని పూర్తిగా ఎండిన తర్వాత కొనుగోలు కేంద్రాన్ని తీసుకొచ్చి ప్రభుత్వం అందిస్తున్న కనీస మద్దతు ధరకు విక్రయాలు జరుపుకోవాలని, కాంటా సమయంలో మోసాలకు పాల్పడకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఇలాగే ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ సంద వీరన్న, ఉపసర్పంచ్ చీరిక వేణురెడ్డితో కలసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్‌చైర్మన్ గుండా రాజు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తేళ్ల శ్రీనివాస్, నాయకులు అశోక్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మాజి సర్పంచ్ మృతి

*మహబూబాబాద్ రూరల్, మే12, ప్రభాతవార్త*



గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న మండలంలోని మల్యాల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఏర్పుల వెంకన్నయాదవ్(45) శుక్రవారం మృతిచెందాడు. గతంలో గ్రామానికి సర్పంచ్‌గా, ఎంపిటిసిగా ఎన్నికై ప్రజలకు సేవలందించారని, గ్రామంలో ఎలాంటి సమస్య వచ్చినా తన సమస్యలాగా భావించి పరిష్కరించేవాడని అలాంటి వ్యక్తి అనారోగ్యంతో మృతిచెందడం గ్రామంతోపాటు కాంగ్రెస్‌పార్టీకి తీరని లోటని నాయకులు, ప్రజలు పేర్కొన్నారు. మృతునికి బార్య వినోద, కుమార్తె, కుమారుడు ఉన్నారు.

## జూనియర్‌ల సమ్మెకు ఎన్డీ, టిపిటిఎఫ్ మద్ధతు



*మహబూబాబాద్ రూరల్, మే12, ప్రభాతవార్త*

ఉద్యోగంలో చేరేసమయంలో ప్రభుత్వం జూనియర్ గ్రామపంచాయతీ కార్యదర్శులకు ఇచ్చిన హామిలను అమలుచేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం సిగ్గుచేటని తెలంగాణ ప్రొగ్రెసివ్ టిచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర మాజీ ప్రదాన కార్యదర్శి మైస శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయ ఆవరణ సమీపాన గత కొద్దిరోజులుగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న సమ్మెకు న్యూడెమోక్రసి పార్టీతోపాటు టిపిటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం సంపూర్ణ మద్ధతు తెలిపి అనంతరం ఆయన మాట్లాడుతూ.. పోరాడి సాదించుకున్న స్వరాష్ట్రంలో నిరుద్యోగుల సంఖ్య పెరిగిపోతుందని ఎంతో కష్టపడి చదివి ఉద్యోగాలు సంపాదిస్తే భద్రత లేకుండా ప్రభుత్వం నిరుద్యోగులను నిర్లక్ష్యం చేస్తుందన్నారు. ఇప్పటికైనా జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు ఇచ్చిన మాటను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు హలావత్ లింగ్యానాయక్, సామ పాపయ్య, ఎస్‌కె. జానిమియా, బాలాష్కి రమేష్, జూనియర్ పంచాయతీ కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

# మన ఊరు మనబడి పనులు పూర్తి చేయాలి

**నెల్లికుదురు, మే 12, ప్రభాతవార్త**

మే చివరినాటికి మొదటి విడుత మన ఊరు మనబడి పనులు పూర్తి చేయాలని మండల ప్రత్యేక అధికారి సూర్యనారాయణ సూచించారు. శుక్రవారం మండల కేంద్రం లోని ఎంపిడిఓ కార్యాలయంలో మనఊరు.. మనబడి కార్యక్రమంపై ఎంఈఓ గుగులోతు రాము అధ్యక్షతన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇప్పటివరకుఎ ఈజిఎస్ పనులు ప్రారంభం కానటువంటి ముని గలవీడు, చిన్నముప్పారం, జామ తండ ప్రాథమిక పాఠశాలలు, నర్సింహులగూడెం ప్రాథమికోన్నత పాఠశాల, రాజులకొత్తపెల్లి జిల్లా పరిషత్ పాఠశాల హెచ్‌ఎం,ఎస్ఎంసీ చైర్మెన్లు, సర్పంచ్‌లతో సమీక్ష నిర్వహించి,ఇప్పటి వరకు ఎందుకు పనులు ప్రారంభం కాలేదని, వెంటనే పనులు ప్రారంభించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ పార్థసారధి, అయా పాఠశాలల చైర్మెన్లు,ఎంఐఎస్ కోఆర్డినేటర్ సుధాకర్, సిఆర్‌పి రవి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలి

**తొర్రూరు రూరల్, మే12, ప్రభాతవార్త**



ప్రజలు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం

ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలని అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ముంజంపల్లి వీరన్న అన్నారు. శుక్రవారం ప్రజాపంథ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సమస్యల పరిష్కారానికై ఈ నెల 15న జిల్లాకేంద్రంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్నామని ప్రజలు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సంవత్సరంలో 200 పనిదినాలు కల్పించాలని, పని ప్రదేశంలో మంచినీరు, నీడ, మెడికల్‌కిట్‌లు అందుబాటులో ఉంచాలన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా చేపడుతున్న ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చింత నవీన్, నిమ్మగడ్డ సత్యం, లకావత్ బీమా, ఎండి రియాజ్, రవి తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణ శిభిరాలను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలి


**తొర్రూరు రూరల్, మే12, ప్రభాతవార్త**



మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కె.శశాంక ఆదేశాల మేరకు డివైఎస్ఓ అనిల్ సలహాలో ఉచిత వేసవి శిక్షణ శిబిరంలో క్రీడలు నిర్వహిస్తున్నట్లు కోచ్ బిక్షపతి తెలిపారు. ఇందులో భాగంగా శుక్రవారం యతిరాజారావు పార్క్‌లో కబడ్డీ, అథ్లెటిక్స్, యోగ, వాలీబాల్, అంబేద్కర్ ఇండోర్‌లో బ్యాట్మెంటన్, కరాటే, జెడ్పిఎస్ఎస్‌లో ఆయా క్రీడల్లో 18సంవత్సరాల లోపు బాలబాలికలకు ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. వారికి ఉదయం బిస్కెట్స్, ఎగ్స్, అరటిపండ్లను అందజేస్తున్నట్లు తెలిపారు. వేసవి శిక్షణ శిభిరాలను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాస్కర్, సురేష్, మధు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## కల్వర్టు నిర్మాణానికి మోక్షమెప్పుడో...

**ముస్తాబాద్, ప్రభాతవార్త :**



చిప్పలపల్లి గ్రామం నుండి గోపాల్‌పల్లెకు వెళ్ళే ప్రధాన రహదారిలో గల మానేరు కెనాల్‌పై గల కల్వర్టు ప్రమాదకరంగా మారింది. ప్రభుత్వం కోట్ల రూపాయలు వెచ్చించి డబుల్ రోడ్డు వేసి ఏళ్ళు గడుస్తున్నా కెనాల్‌పై కల్వర్టు మాత్రం మోక్షం కలగడం లేదు. వాహనదారులు డబుల్ రోడ్డుపై ప్రయాణిస్తూ మూలమలుపు దాటగానే ఆకస్మికంగా సింగిల్ రోడ్డుతో కూడిన కల్వర్టు ఉండడం కల్వర్టుకు ఇరువైపుల ప్రహారీ ఎత్తుగా లేకపోవడం సరైన సూచికల బోర్డులు కడా లేకపోవటంతో ప్రయాణికులు ప్రమాదాల బారినపడుతున్నారు. ఎల్లారెడ్డిపేట్, గంభీరావుపేట, తంగళపల్లి మూడు మండలాలకు లింక్ రోడ్డు కావడంతో నిత్యం వందల సంఖ్యలో వాహనాలు నడుస్తుంటాయి. ఇకముందు ప్రయాణికులు ప్రమాదాల బారిన పడకముందే సంబంధిత అధికారులు వెంటనే స్పందించి డబుల్ రోడ్డుకు తగ్గట్లుగా నూతన కల్వర్టు నిర్మాణం చేపట్టాలని ఆ ప్రాంత ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

## నష్టపరిహారం ఇప్పించాలని ఫిర్యాదు

**తొర్రూరు రూరల్, మే12, ప్రభాతవార్త**



మా కంపెనీ విత్తనాలు వాడితే అధిక దిగబడులు వస్తాయనడంతో విత్తనాలు కొనుగోలుచేసి తీరా పంట వేసాక దిగుబడి సరిగా రాలేదని సదరు విత్తన కంపెని నుండి నష్టపరిహారం ఇప్పించాలని నర్సింహులపేట మండలకేంద్రానికి చెందిన రైతులు భూక్య రాజు, భూక్య శంకర్‌లు కోరారు. శుక్రవారం జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం ఇంచార్జ్ వింజమూరి సుధాకర్‌కు పిర్యాదు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రబీలో వరి పండించేందుకు బేర్ కంపెనీకి చెందిన వరివిత్తనాలు కొనుగోలు చేశామని, ఎకరానికి 12 నుండి 15క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుందని నమ్మించారని ఎకరాకు 3నుండి4 క్వింటాళ్ల దిగుబడి మాత్రమే వచ్చిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. నాసిరకం వరి విత్తనాలు తమకు అంటగట్టి మోసగించిన కంపెనీ నుండి పరిహారం అందించాలని కోరారు. బేర్‌కంపెనీకి నోటీసులు పంపించి నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని డిసిఐసి ఇంచార్జ్ సుధాకర్ రైతులకు హామి ఇచ్చారు.

## కాంట్రాక్టు కార్మికుల మెనేజ్‌మెంట్ సిస్టంపై శిక్షణ

**గోదావరిఖని, ప్రభాతవార్త.**



సింగరేణి ఆర్జీ 1 జిఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో కాంట్రాక్టు కార్మికుల మెనేజ్‌మెంట్ సిస్టంపై శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఆర్జీ 1 ఏరియాలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు సంబంధించిన ఇన్ మాస్టర్లను శాప్‌లో నమోదు, వారి వ్యక్తిగత వివరాలను శాప్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు, వారి ఆరోగ్య వివరాలు, మెడికల్ హిస్టరీ తదితర వివరాలను ఏ విధంగా శాప్ ద్వారా ఆన్‌లైన్‌లో ఎంటర్ చేయాలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. దీని ద్వారా ఏరియాలో పని చేస్తున్న ప్రతి ఒక్క కాంట్రాక్టు కార్మికుని పూర్తి వివరాలు అత్యంత సులభంగా తెలుసుకోవచ్చని, ఎక్కడి నుంచైనా పొందవ్చని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఓటూజిఎం రాంమోహన్, డిజిఎం ఐటి హరి ప్రసాద్, ఫారెస్ అధికారి అభిలాష్, సీనియర్ పీవో బంగారు సారంగపాణి, ఈఈ దుర్గాప్రసాద్, సంక్షేమాధికారులు హనుమంత రావుతదితరులున్నారు.

# తొర్రూరు వార్త

## సిఎం క్రీడాకప్‌కు ధరఖాస్తులు ఆహ్వానం : ఎంపిడిఓ

**నెల్లికుదురు, మే 12, ప్రభాతవార్త**



జిల్లా స్థాయిలో నిర్వహించే ముఖ్యమంత్రి కప్ క్రీఢలకు మండల స్థాయినుండి ఆసక్తి కలిగిన క్రీడాకారులు ధరఖాస్తులు చేసుకోవచ్చునని ఎంపిడిఓ శేషాద్రీ తెలిపారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ....మండల స్థాయిలో ఈ నెల 15 నుండి 17వ తేది వరకు క్రీడలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సిఎం కప్‌లో పోటీ క్రీడలు 5 రకాలు ఉంటాయని, అందులో (1) అథ్లేటిక్స్ ( మెన్/ఉమెన్) (2) ఫుట్‌బాల్ మెన్ మాత్రమే (3) కబడ్డీ ( మెన్/ఉమెన్) (4) వాలిబాల్ ( మెన్/ఉమెన్) (5) ఖోఖో ( మెన్/ఉమెన్) పోటీలు ఉంటాయన్నారు. అసక్తి కలిగిన క్రీడాకారులు స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ధరఖాస్తులు ఇచ్చి పేరు నమోదు చేసుకోవాలని సూచించారు.

## కార్యకర్తలకు అండగా ఉంటాం

**నర్సింహులపేట, మే 12, ప్రభాతవార్త**



కార్యకర్తల కష్టసుఖాల్లో ఎల్లవేళల అందుబాటులో ఉంటామని డోర్నకల్ కాంగ్రేస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ డాక్టర్ రామచంద్రునాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని రామన్నగూడెం శివారు రూప్లా తండాకు చెందిన పార్టీ నాయకులు నరేష్ తండ్రి మృతి చెందటంతో వారి కుటుంబాన్ని పరమార్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జినుకల రమేష్, బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు రాజశేఖర్, పెద్దనాగారం స్టేజి సర్పంచ్ సోమిరెడ్డి నాయకులు రామకృష్ణ, వెంకన్న, మహాబూబ్ ఖాన్, రెడ్యా, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి నూతన కమిటీ ఎన్నిక

**తొర్రూరు రూరల్, మే12, ప్రభాతవార్త**

డివిజన్ కేంద్రంలోని లయన్స్ భవనంలో శుక్రవారం జిల్లా పద్మశాలి



సంఘం ఆధ్వర్యంలో నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షునిగా కోట వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా కస్తూరి పూలేందర్, కోశాధికారిగా బైరి లక్ష్మినారాయణలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలు సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల వెంకన్న, ప్రధానకార్యదర్శి అలువాల రామకృష్ణ, కోశాదికారి పెండెం రమేష్‌ల సమక్షంలో ఎన్నికల అధికారులుగా డాక్టర్ చందా మల్లయ్య విశ్రాంత తహాశీల్దారు చిలుకమారి రాంచంద్రయ్య, విశ్రాంత ఉపాధ్యాయులు కూరపాటి వెంకటేశ్వర్ల సమక్షంలో ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో చిట్యాల శంకర్, బుధారపు శ్రీనివాస్, కందగట్ల సోమశేఖర్, ఈశ్వర్, మోహన్, భాస్కర్, శ్రావణ్, సంతోష్, వివిధ గ్రామాల అధ్యక్ష, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద ఆడబిడ్డ పెళ్లికి ఆర్థిక సాయం అందించిన బొద్దుల

**ఎలిగేడు,ప్రభాతవార్త :**
ఎలిగేడు మండల కేంద్రంలోని కోమండ్ల సత్యనారాయణ కూతురు సంజన వివాహం నిశ్చయముగా నిరుపేద కుటుంబ కావడంతో ఆర్థిక సహాయం అందించాలని కేసీఆర్ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జూలపల్లి జడ్పిటిసి బొద్దుల లక్ష్మన్న కోరగా కేసీఆర్ సేవాదళం మండల అధ్యక్షుడు బింగి రాజు చేతుల మీదుగా పెళ్లిచీరతో పాటు ఆర్థిక సహాయాన్ని అందించారు. అడిగిన వెంటనే ఆర్థిక సాయం అందించిన లక్ష్మణ్‌కు వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేసీఆర్ సేవాదళం పెద్దపల్లి జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి బొద్దుల సాయినాథ్, ఉపాధ్యక్షుడు నాగరాజు,మండల కార్యదర్శి రాయలేని శ్రీనివాస్, మండల శ్రీశైలం,వెంకటేశం,బత్తిని మహేష్‌లు పాల్గొన్నారు.



## క్రీడాకారులకు పండ్లు పంపిణీ



**చందుర్తి, ప్రభాతవార్త :**
రుద్రంగి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ పాఠశాలలో సమ్మర్ క్యాంప్‌లో భాగంగా వాలీబాల్ క్రీడాకారులకు గురువారం బీఎస్పీ మండల అధ్యక్షులు కట్కూరి శంకర్ ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమ్మర్ క్యాంప్‌లో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ మండల ప్రధాన కార్యదర్శి దేశవేని భూమేశ్, గ్రామశాఖ అధ్యక్షులు కాదాసు మహేందర్, సెక్టార్ కార్యదర్శి పోసు తిరుపతి, నాయకులు కట్కూరి రమేశ్, వ్యాయామ ఉపాధ్యాయులు సుంచు అనిల్ కుమార్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## సిబిఎస్ఇ ఫలితాలలోనవోదయ విజయ దుందుబి

**చొప్పదండి ప్రభాతవార్త:**
చొప్పదండి పట్టణంలోని జవహర్ నవోదయ విద్యాలయంలోని 10వ, 12వ తరగతి సిబిఎస్ఇ వార్షిక ఫలితాలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించి విజయ దుందుబి మోగించారని ప్రిన్సిపాల్ పి. మంగతయారు తెలిపారు. గత 10 సంవత్సరాల నుండి అత్యుత్తమ ఫలితాలను సాధిస్తూ అదే స్ఫూర్తితో విజయ పరంపర కొనసాగుతుందని తెలిపారు. 12వ తరగతి ఫలితాలలో మహేష్ బోయిని 482/500, మానస మార్తడ్ 460/500, అక్షయకూమర్ బండ్ల 459/500 పదవ తరగతి వార్షిక ఫలితాలలో శ్రీవర్ధన్ చిట్యాల 485/500, శ్రీకర్ గంగిశెట్టి 482/500, రిషివర్ధన్ అనగండ్ల 481/500, సాయి విశ్వతేజ్ పటేల్ 481/500, విద్వత్ కల్వ 481/500 మార్కులు సాధించారని తెలిపారు. పిటిసి సభ్యులు విద్యాలయ ప్రిన్సిపాల్‌ను సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.

## మండల స్థాయి సీఎం కప్ పోటీలు

**గంభీరావుపేట, ప్రభాతవార్త :**
మండల స్థాయి సీఎం కప్ పోటీలు ఈ నెల 15 నుండి 17 వరకు జరగనున్నట్లు ఎంపీడీవో శ్రీనివాస్ శుక్రవారం తెలిపారు. గంభీరావుపేట మండల కేంద్రంలోని కేజీ టు పీజీ క్యాంప్ గ్రౌండ్‌లో జరిగే పోటీలకు 15 నుండి 36 ఏళ్ల యువతి యువకులు అర్హులని వివరించారు. వాలీబాల్ కబడ్డీ, ఖోఖో ఫుట్‌బాల్, అథ్లెటిక్స్ 100 మీటర్లు రన్నింగ్ 400 మీటర్లు రన్నింగ్ క్రీడలు ఉన్నట్లు తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు ఈ నెల 14లోపు వ్యాయామ ఉపాధ్యాయులు శ్యాంసుందర్ 9963869512, శ్రీనివాస్ 9704642578, భాను 9885598502, నరేష్ 9494355220లను సంప్రదించాలని పేర్కొన్నారు.

## సిఎం కెసిఆర్ పాలనలో ప్రతి ఒక్కరికి కష్టాలే

**ఉద్యోగాలు కల్పించడంలో విఫలమైన కెసిఆర్ ప్రభుత్వం**
**కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కార్యదర్శులను రెగ్యులైజ్ చేస్తాం**
**అవార్డులతో ప్రభుత్వానికి పేరు**
**మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు విజయలక్ష్మి**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**
కెసిఆర్ ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగ ,ఉపాధి అవకాశాలు కల్పించడంలో విఫలమైందని మహిళా కాంగ్రెస్ జగిత్యాల జిల్లా అధ్యక్షురాలు,మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాటిపర్తి విజయలక్ష్మి ఆరోపించారు.రాష్ట్రవ్యాప్తంగా 15 రోజులుగా సమ్మె చేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమ్మెలో భాగంగా జగిత్యాల జిల్లా కేంద్రంలో సమ్మె చేస్తున్న పంచాయతీ జూనియర్ కార్యదర్శులకు శుక్రవారం తాటిపర్తి విజయలక్ష్మిదేవేంధర్‌రెడ్డి సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ పంచాయతీ జూనియర్ కార్యదర్శులు చేస్తున్న సమ్మె న్యాయబద్ధంగా ఉందని,తెలంగాణ రాష్ట్రం వస్తే సమ్మెలు,ధర్నాలు ఉండవని పేర్కొన్న బిఆర్ఎస్ ప్రభుత్వం గత 15 రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా జూనియర్ కార్యదర్శులు సమ్మె చేస్తున్నా ప్రభుత్వం మొద్దునిద్ర పోతుందని ఎద్దేవా చేశారు.జూనియర్ కార్యదర్శుల సమ్మెకు కాంగ్రెస్‌పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని ఆమె పేర్కొన్నారు.చాలీచాలనీ జీతాలలో కాలం వెళ్లబుచ్చుతున్నారని,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే జూనియర్ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేస్తామని,అది కాంగ్రెస్ పార్టీ విధానమని చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వం గత 8 ఏండ్లుగా ఉద్యోగాలు కల్పించడంలో విఫలం అయిందని లక్షలాది నిరుద్యోగుల సమస్యల వల్ల పంచాయతీ జూనియర్ కార్యదర్శుల పోస్టులకు డిగ్రీ,బిటెక్,యంఎ,పీజిలు ఉన్న తమ కుటుంబాన్ని పోషించుటకు పెద్ద పెద్ద చదువులను దారపోశారని వారిని ప్రభుత్వం చిన్న చూపు చూడడం సరికాదన్నారు.గ్రామాల్లో కార్యదర్శులు చేసిన కార్యక్రమాలతోనే జాతీయ స్థానంలో రాష్ట్రానికి 79 అవార్డులు వచ్చాయని గుర్తుచేస్తూ అవార్డులు మీకు అభియోగాలు కార్యదర్శులకా అని ప్రభుత్వం తీరుపై విజయలక్ష్మి మండిపడ్డారు.వరంగల్ జిల్లా నర్సంపేటలో సోని అనే జూనియర్ కార్యదర్శి ఆత్మహత్య చేసుకుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఆమెకు ఆత్మశాంతి కలగాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గాజుల రాజేంధర్,యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ముంజాల రఘువీర్‌గౌడ్,యూత్ నాయకులు కాలేరు నాగేంద్ర,సంతోష్,తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న నిజాంబాద్ ఎంపి ధర్మపురి అరవింద్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**
జగిత్యాల రూరల్ మండలం తాటిపల్లి గ్రామానికి చెందిన జట్టి రాజిరెడ్డి-మల్లవ్వల కూతురు వివాహానికి హాజరై నూతన వధూవరులను శుక్రవారం ఆశీర్వదించిన నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ డా.భోగ శ్రావణిప్రవీణ్,జగిత్యాల జిల్లా అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణ, కార్యకర్తలు పాల్గొన్నారు.



## విఓఎల పోస్టు కార్డుల నిరసన



**గూడూరు, మే 12, ప్రభాతవార్త**
తమను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనాలు చెల్లించాలన్న డిమాండ్‌తో గత 24 రోజులుగా నిరవధిక సమ్మె కొనసాగిస్తున్న మండలంలోని ఐకెపి విఓఎలు శుక్రవారం పోస్టు కార్డుల నిరసన చేపట్టారు. తమ ఉదో యగాలకు సంబంధించిన డిమాండ్లతో పాటు పొదుపు సంఘాలకు చెందిన మరి కొన్ని డిమాండ్లను కొత్తగా జోడించి సమ్మె కొనసాగిస్తున్నారు. కాగా ఈ డిమాండ్లన్నింటిని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష ్కరించాలని సిఎం కెసిఆర్‌ను కోరుతూ విఓఎలు పోస్టు కార్డులపై రాసి సమ్మె శిబిరంలో ప్రదర్శించారు. అనంతరం ఆ ఉత్తరాలను పోస్టు చేసారు. ప్రభుత్వం స్పందించకుంటే తమ ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని పేర్కొన్నారు.

## జూలపల్లి లో చీఫ్ మినిస్టర్ 2023 సన్నాహక సమావేశం

**ఎలిగేడు,ప్రభాతవార్త :**
జూలపల్లి మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో చీఫ్ మినిస్టర్ కప్ 2023 సన్నాక సమావేశం శుక్రవారం ఎంపీపీ కూసుమట్ల రమాదేవి,జూలపల్లి బొద్దుల లక్ష్మణ్‌ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ,జడ్పీటీసీలు మాట్లాడుతూ మే 15,16,17 తేదీలలో జూలపల్లి బాలుర హై స్కూల్ క్రీడా మైదానంలో అథ్లెటిక్ విభాగంలో 100 మీటర్లు రన్నింగ్ కోకో కబడ్డి వాలీబాల్ ఫుట్బాల్ క్రీడలు నిర్వహిస్తున్నామన్నారు. 16 సంవత్సరాల నుండి 36 సంవత్సరాలు ఉన్న క్రీడాకారులు మండల స్థాయిలో గెలిస్తే జిల్లా స్థాయికి ఎంపిక కాబడతారని తెలిపారు. జిల్లా స్థాయిలో 22,23,24 తేదీలలో రాష్ట్రస్థాయిలో 28 నుండి 31 క్రీడలు జరుగుతాయని ఆసక్తి ఉన్న క్రీడాకారులు జూలపల్లి పీఈటి ఏ.సురేష్ 9440562832 సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జయశ్రీ,ఎంపీడీవో వేణుగోపాలరావు,ఎంపీఓ పిఈటి సురేష్‌లు పాల్గొన్నారు.

## నర్సుల సేవలు మరవరానివి

**ఎలిగేడు,ప్రభాతవార్త :**
రోగులకు వైద్యం అందించడంలో నర్సుల పాత్ర మరువలేనిదని ధూళికట్ట సర్పంచ్ గొల్లే కావేరి భూమేష్ అన్నారు. శుక్రవారం ప్రపంచ నర్సుల దినోత్సవం పురస్కరించుకొని ధూళికట్ట కంటి వెలుగు కార్యక్రమంలో విధులు నిర్వహిస్తున్న వైద్య సిబ్బందికి ,నర్సులను సర్పంచి గొల్లే కావేరి శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కరోనా సమయంలో తమ ప్రాణాలను పణంగా పెట్టి ప్రజలకు వైద్యం అందించిన నర్సుల పాత్ర మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారి నిస్సి క్రిష్టినా,ఎంపీఓ అనిల్‌రెడ్డి,ఆశలు,అంగన్వాడి కార్యకర్తలు,గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఎలిగేడు ఎంపీపీ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే దాసరి

**ఎలిగేడు,ప్రభాతవార్త :**
ఎలిగేడు ఎంపీపీ తానుపర్తి స్రవంతి మాతృమూర్తి రజని ఇటీవల అనారోగ్యానికి గురై గురువారం మరణించడంతో శుక్రవారం పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి వారి స్వగ్రామమైన నిట్టూరులో వీరి కుటుంబాన్ని పరామర్శించి,సంతాపం వ్యక్తం చేశారు. వీరి వెంట పెద్దపల్లి ఎంపీపీ బండారి స్రవంతి లతో పాటు టిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.



# రైతు రాజు కావాలన్నదే సిఎం కేసీఆర్ లక్ష్యం

### రాష్ట్ర మంత్రులు నిరంజన్‌రెడ్డి, ఎర్రబెల్లి దయాకర్‌రావు



**తొర్రూరు రూరల్, మే12, ప్రభాతవార్త**

రైతు రాజు కావాలన్నదే సిఎం కేసీఆర్ ప్రధాన లక్ష్యం అని రాష్ట్ర మంత్రులు నిరంజన్‌రెడ్డి, ఎర్రబెల్లి దయాకర్‌రావులు అన్నారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలో పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతులు సంతృప్తికరంగా ఉన్నారని, తెలంగాణ తరహా ధాన్యం కొనుగోలు కేంద్రాలు దేశంలో ఎక్కడా లేవన్నారు. అకాల వర్షాల వల్ల జరిగిన నష్టం తప్పా సమస్యలేవి లేవని, ధాన్యం రవాణాకు సమయానుకూలంగా లారీలు వస్తున్నాయని రైతులు తెలిపారు. సిఎం కేసీఆర్ రైతుపక్షపాతి అని దేశంలో లేని అనేక రైతు సంక్షేమ పథకాలు రాష్ట్రంలో ప్రవేశపెట్టాడన్నారు. గత 75ఏళ్లలో లేని అభివృద్ధిని సిఎం కేసీఆర్ ఒక్క తొమ్మిది సంవత్సరాల్లోనే చేసి చూపించారన్నారు. రాబోయే ఎన్నికల్లో సంక్షేమ పథకాలే పార్టీని అగ్రస్థానంలో నిలుపుతాయని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం మండలంలోని అమ్మాపురం నిర్వహిస్తున్న ఉచిత కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాన్ని సందర్శించారు. ఈ శిక్షణ ద్వారా తమకు మనోధైర్యం పెరిగిందని మహిళలు తెలిపారు. నిర్ణీత కాలంలో అన్నిరకాల కుట్టు శిక్షణ అందుతుందన్నారు. మంత్రి ఎర్రబెల్లి ద్వారా తమకు ఈ శిక్షణతోపాటు వరంగల్‌లో ఏర్పాటు చేసే మెగా టెక్స్‌టైల్ పార్కులో ఉపాధి అవకాశాలు కలుగుతాయని తెలిపారు. మహిళ సాధికారతలో ఉచిత కుట్టుశిక్షణ అద్భుతమని, ఇది రాష్ట్రవ్యాప్తంగా చేస్తే బాగుంటుందని మంత్రి నిరంజన్‌రెడ్డి తెలిపారు. ఉచిత కుట్టు శిక్షణతో మహిళ సాధికారత సాధ్యమవుతుందన్నారు. దీనిని పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును మంత్రి నిరంజన్‌రెడ్డి అభినందించారు. వారి వెంట బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు ఉన్నారు.

# చెక్‌డ్యాం ధ్వంసం, వృధాగా పోతున్న నీరు





**నర్సింహులపేట, మే 12, ప్రభాతవార్త**

మండలంలోని ముంగిమడుగు శివారు ఆకేరువాగుపై నిర్మించిన చెక్‌డ్యాంను శుక్రవారం గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేయడంతో నీరు వృధాగా పోతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని స్థానిక ఎమ్మెల్యే రెడ్యానాయక్ ఆకేరువాగుపై చెక్‌డ్యాం కట్టించారు. ఐతే కొంతమంది ఇసుక మాఫియ ఇసుకును తోడుకునేందుగాను చెక్‌డ్యాంను ధ్వంసం చేశారని ఆరోపిస్తున్నారు. తక్షణమే డ్యాంను ధ్వంసం చేసిన వారిని గుర్తించి వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని, చెక్‌డ్యాం పునరుద్దరణ చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

# తహశీల్దార్‌ను నిలదీసిన రైతులు

### వారసత్వ భూములను ఒక్కనికి ఏలా పట్టాచేస్తారని వాగ్వివాదం

### తండ్రిని నమ్మించి పట్టా చేసుకున్నారని ఆవేదన

**నర్సింహులపేట, మే 12, ప్రభాతవార్త**

వారసత్వంగా తనకు రావల్సిన వాటాను తన సహోదరుడు రాజకీయ పలుకుబడిని ఉపయోగించుకని అధికారులతో కుమ్మక్కై, మా అనుమతి లేకుండానే ఏలా రిజిస్ట్రేషన్ చేస్తారని రైతు తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ వివేక్‌ను నలిదీశారు. బాధిత రైతు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి...మండలంలోని వస్రాం తండాకు చెందిన జాటోతు హాడ్యాకు 3 కుమారులు,పెద్ద కుమారుడు దళపతి, రెండవ కుమారుడు సీతరాం, మూడవ కుమారుడు రవిలు ఉన్నారు. తండ్రికి 6ఎకరాల భూమి ఉంది. అందులో ఓ కుమారుడు సీతరాం నాయక్ వస్రాం తండ సర్పంచ్‌గా ఉన్నాడు.ఇటీవల కాలంలో సీతరాం మనువడు అఖిల్‌కు 4.32 ఎకరాలు కార్యాలయానికి రాకున్నా తండ్రి ఇంటి వద్దనే గిఫ్ట్ రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు. రిజిస్ట్రేషన్ అనంతరం 5గుంటల భూమి వేరే వారికి అమ్మేసుకున్నాడు.పెద్ద కుమారుడు దళపతి తన తండ్రికి తలా రెండు ఎకరాలు పంచుకుంటున్నామని మాయ మాటలు చెప్పి తనకు తెలియకుండానే పట్టాచేశారని, ఈ విషయంపై కోర్టులో కేసువేశామని,జిల్లా కలెక్టర్‌కు గ్రివెన్‌సెల్ ఫిర్యాదు చేసినప్పటికి ఉన్నతాధికారులు చర్యలు లేకపోవడంతో పట్టాను రద్దుచేయాలని తహశీల్దార్‌ను నిలదీసినట్లు తెలిపారు. గిఫ్ట్ రిజిస్ట్రేషన్‌ను తండ్రి అనుమతితోనే చేశామని స్థానిక తహశీల్దార్ వివేక్ తెలుపుతున్నారు.



# లక్ష్యానికి అధికంగా కూలీ శాతం పెంపు..

### యంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్

**కాటారం, మే 12, ప్రభాతవార్త**

లక్ష్యానికి అధికంగా 10శాతం కూలీల సంఖ్య పెంపు కొరకు సమావేశాన్ని కాటారం మండలకేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యలయంలో ఏర్పాటు చేయడం జరిగిందని యంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్ శుక్రవారం తెలిపారు. యంపిడిఓ ఆధ్వర్యంలో ఉపాధి సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా మండల ప్రత్యేకాధికారి సంజీవరావు హాజరై మాట్లాడారు. యాక్టివ్ జాబ్ కార్డుల ప్రకారం లక్ష్యం ప్రకారం ప్రతి గ్రామంలో కూలీలు పనికొచ్చే విధంగా చూడాలని ఆదేశించారు. అలాగే దినసరి కూలీ వేతనం కనీసం రూ.210వచ్చేలా పని చేపించాలని అన్నారు. ఎండలు మండుతున్న నేపథ్యంలో నర్సరీలలో పెంచుతున్న మొక్కలకు, ప్లాంటేషన్ మొక్కలకు ఉదయం సాయంత్రం రెండు పూటల నీటిని పట్టాలని తెలిపారు. జాతీయ రహదారి మేడిపల్లి నుండి నస్తూర్‌పల్లి వరకు నాటిన యంఎల్‌పి



మొక్కలకు వాచర్‌లతో ప్రతిరోజు సాసరింగ్, కలుపు తీయుట, ట్రీగార్డ్ సరి చేయుట, నీరు పట్టుట తదితర పనులు చేపించాలన్నారు. త్రపిరోజు అన్ని పనులను పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో ఏపిఓ నేరడ వెంకన్న, టిఏలు శ్రీనివాస్, మనోజ్, రవళి, పంచాయతీ కార్యదర్శులు, క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

# సీతారాం ప్రాజెక్టుతో బయ్యారం మండలం సస్యశ్యామలం



**బయ్యారం మే 12 ప్రభాతవార్త:**

బయ్యారం మండలంను పచ్చని పంటలతో సస్యశ్యాలం చేస్తామని సీతారాం ప్రాజెక్టుతో నీటిని తెచ్చి బయ్యారం పెద్దచెరువును రిజర్వాయర్ చేసి మండలంతోపాటు, గార్ల, డోర్నకల్ మండలాలలో రెండు పంటలు పండించే విధంగా చేస్తామని మాజీమంత్రి తుమ్మలనాగేశ్వరరావు తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళ్లన సభ నిర్వహించగా ఈ సభకు ముఖ్యఅతిధిగా వచ్చిన తుమ్మల ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధిని అదేవిధంగా సంక్షేమ పథకాలను వివరించారు. దేశంలో ఎక్కడాలేని విధంగా 24గంటలకరెంటు ఇస్తున్నఏకైక రాష్ట్రం తెలంగాణ అని ప్రజలకు స్వచ్ఛమైన నీటిని మిషన్ భగీరథ ద్వారా అందిస్తున్నామని అన్నారు. బయ్యారం మండలంలో బయ్యారం పెద్దచెరువును మీడియం ప్రాజెక్టుగా చేసుకున్నామని ఇక సీతారాం ప్రాజెక్టు ద్వారా నీటిని తేవడం జరుగుతుందని ప్రతిపాదనలు పంపామని ఈలోపు కాలువల మరమత్తులు చేపట్టాలని కోరుతున్నారని ఇదికూడాపూర్తి చేస్తామని అన్నారు. రోళ్లపాడులో నాడు సియం శంకుస్థాపన చేశారని గుర్తుచేశారు ,బయ్యారం పెద్దచెరువును రిజర్వాయర్ చేసి సాగునీటికి ఇబ్బంది లేకుండా చేస్తామని స్పష్టం చేశారు మాజీమంత్రి. ఇల్లందు ఎమ్మెల్యే హరిప్రియనాయక్ మాట్లాడుతూ దేశం మొత్తం కెసిఆర్ వైపే చూస్తున్నదని ఇప్పటికే అనేక రాష్ట్రాలలోని ప్రజలు తెలంగాణ మోడలు కావాలని కోరుకుంటున్నారని అనేకమంది బారీగా బిఆర్ఎస్‌లో చేరుతున్న విషయంను గుర్తుచేస్తూ, తెలంగాణ ప్రజలు పట్టం కట్టేది కెసిఆర్ పాలనకే అని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో యంపిపి చేపూరి మౌనిక, వైస్ యంపిపి బిఆర్ఎస్ మండలఅధ్యక్షుడు తాతాగణేష్. యంపిటిసి శైలజా ప్రభాకర్‌రెడ్డి, ఉపసర్పంచ్ వీరబోయిన కవిత, సొసైటిచైర్మన్ మూల మధుకర్‌రెడ్డి,రైతు సమన్వయ జిల్లానాయకులు కొండ్రెడ్డి సోమిరెడ్డి, మండల కన్వీనర్ రేఖా ఉప్పలయ్య, ఎనుగుల ఐలయ్య, ఎనుగుల రాకేష్, సూరం సుదాకర్‌రెడ్డి, తిరుమల ప్రబాకర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు. అత్మీయ సమ్మేళ్లనంకు బారి బందోబస్త్ మండలంలో శుక్రవారం నిర్వహించిన అత్మీయ సమేళ్లనంకు మాజీమంత్రితుమ్మల ఇల్లందు ఎమ్మెల్యే హరిప్రియనాయక్‌లు రాగ మండలకేంద్రంలో బారి పోలీస్ బందోబస్త్‌ను ఏర్పా చేశారు. మండలకేంద్రంలో బిఆర్ఎస్ కార్యకర్తలు బారీ ప్రదర్శన చేపట్టగా ఈ ర్యాలీకి ఇబ్బందిగా ఉండకుండా అటువైపుగా ఇతరవహానానలు పోకుండా స్పెషల్ పార్టీ పోలీసులతో పహారా చేపట్టారు.